7 ప్లాట్ల గొప్పవేలం

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషనుచే మంజూరిపొంది ఖైరతాబాద్‌లో ఎంప్లాయి మెంటు ఆఫీసుదగ్గర రాయ్ మురళీధర్ బహద్దూర్ బంగ్లాకు ఆనుకొని మెయిన్ రోడ్డుపై గలవి. కాలేజీలకు & సెక్రటేరియట్ మరియు కార్యాలయములకు సమీపమునవున్న ఇవి రేపు ఉదయము 10-0 గం॥ వేలం వేయబడును.

వలీ బ్రదర్స్, ఆక్షనీర్స్

మోజంజాహి మార్కెట్ వద్ద, హైద్రాబాద్.

సంపుటం 12 సంచిక 9

స్థాపితం 1925 రిజిష్టర్డు H నం. 46

గోలకొండపత్రిక

10 — 1 —1959 శనివారం హైదరాబాద్

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయా పైసలు

101003

గొప్ప వేలం అమ్మకము

స్వర్ణావకాశమును వినియోగించుకోండి.

మంగల్ ఘాట్, దిలావర్ గంజ్ వద్దగల పక్కా బంగ్లా నెంబరు 18-1-680 విడిభాగములు గలిగి స్వాధీనములో వున్నట్టిది రేపు ఉదయం 10-0 గం॥ వేలంలో అమ్మబడును.

మెజెస్టిక్ గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్

నాంపల్లి, హైద్రాబాద్.

ప్రజల జీవన స్థాయిని అభివృద్ధిపరచడమే కాంగ్రెస్ ధ్యేయం

దేశసమస్యల పరిష్కారానికి ప్రతిఒక్కరి సహకారం అవసరం

64 వ కాంగ్రెస్ మహాసభ అధ్యక్షస్థానం నుండి ఢేబర్ ప్రసంగం

అళయంకర్‌నగర్, జనవరి 9

జీవనస్థాయి తక్కువగా ఉన్నవారిని ఉద్ధరించే గురుతర బాధ్యత కాంగ్రెసు వాదులపై ఉన్నదనీ, దేశకాల పరిస్థితుల కనుగుణంగా వ్యవహరించకపోతే దేశం పురోగమించలేదనీ, పైపెచ్చు అలజడి ప్రారంభం కావచ్చుననీ నేడిక్కడ ప్రారంభమైన 64వ కాంగ్రెసు మహాసభలో అధ్యక్షోపన్యాసమిస్తూ శ్రీ యు. ఎన్. ఢేబర్ హెచ్చరించారు.

"అలా అలజడి ఏర్పడాలని ఎవరూ కోరరు. కాని కాలం మనకు వ్యతిరేకంగా నడుస్తున్నది. ప్రపంచంనడవడం లేదు; విపరీతమైన వేగంతో ఎగురుతున్నది. ఈ కాలానికి, మార్పుకు అందుకొనలేకపోతే వెనుకబడిపోతాము" అని శ్రీ ఢేబర్ అన్నారు.

కాంగ్రెసును, కాంగ్రెసు ప్రభుత్వాలను విమర్శించే వారు మహోన్నతమైన యీ సమస్యను అర్థం చేసుకొన్నట్లులేదని ఆయనన్నారు. అలా అర్థం చేసుకొంటే వారు యిప్పటివలె కాంగ్రెసును విమర్శిస్తారనీ తాను భావించడంలేదని కాంగ్రెసు అధ్యక్షులు అన్నారు.

అనేక యిబ్బందులలో పీకవరకూ మునిగిఉన్న భారత ప్రజల జీవిత సమరాలలో సహాయపడడానికి అనుభవం, వివేకం, సమర్థతగల ప్రతిఒక్కరి, ప్రతి వర్గము యొక్క సహకారం దేశానికి అవసరమని శ్రీ ఢేబర్ అన్నారు.

ప్రయివేటురంగ సహకారం

ప్రయివేట్ రంగ సహకారం అవసరమని విజ్ఞప్తిచేస్తూ భారత జాతీయ కాంగ్రెసు ఎవరికీ హానిచేయదనీ, ప్రయివేటు పరిశ్రమలలో దేశభక్తి లేదనిగాని ప్రజలపై వారికి ప్రేమ లేదనిగాని తాము అనడంలేదని శ్రీ ఢేబర్ అన్నారు. దేశ జీవనంపై ఒక వైపుని కాంగ్రెసుకలిగి ఉన్నది. దానిని అభివృద్ధి పరచడానికి అన్ని విధాలా కృషిచేస్తున్నది.

ఒక వైపున జాతీయం చేయడానికి వ్యతిరేకంగానూ, మరో వైపున ప్రయివేటు రంగం ఉనికికి వ్యతిరేకంగానూ నినాదాలు తగ్గుతున్నందుకు శ్రీ ఢేబర్ సంతోషాన్ని ప్రకటించారు. పరిజ్ఞాన స్వామ్యానికీ, యోజనకూ, ప్రయివేటు రంగానికీ, సోషలిస్టు వ్యవస్థ సమాజానికీమధ్య వ్యత్యాసం ఉన్నదనే ప్రశ్న మనకు చిక్కు సమస్యగాలేదనీ, భారత దేశంలో పరిశ్రమలకు ప్రభుత్వంబ్బు పెట్టినా, ప్రయివేటు సంస్థలు పెట్టులబడి పెట్టినా అవి జాతీయ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడానికే తోడ్పడగలవనీ ఆయనన్నారు.

త్వరలోనే కాంగ్రెసు అధ్యక్ష పదవిని విరమించుకొంటున్న శ్రీ ఢేబర్ 12,000 మాటలుగల తన ప్రసంగంలో దేశీయ, విదేశీయ సంఘటనల్ని సమీక్షించారు. దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గం గురించి ప్రస్తావించారు.

ద్వితీయ ప్రణాళిక

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని మిగిలిన రెండు సంవత్సరాలలోనూ వ్యవసాయోత్పత్తిని అధికం చేయడం ద్వారానూ, చిన్న మొత్తాల పొదుపు మున్నగు చర్యలద్వారా ధనార్జనచేసి అన్ని కార్యక్రమాలనూ పూర్తిచేయాలని ఆయనన్నారు. ఈ రెండేళ్ళలోనూ మనం చేసేకృషినిబట్టి తృతీయ ప్రణాళిక, ఆ తరువాతి ప్రణాళికల కొరకు ఎంతగా కృషిచేయగలమో తెలుస్తుంది.

1958లో ప్రజాస్వామ్యం

1958 సంవత్సరంలో అనేక దేశాలలో ప్రజాస్వామ్యానికి స్వస్తి జరిగిందనీ, ఒక దాని తరువాత ఒకటి చొప్పున ఆదేశాలు సైనికాధికారానికి వచ్చినవనీ ఢేబర్ అన్నారు. ఆ ప్రభావం ఇండియాపై కూడ పడిందన్నారు. బెర్లిన్ సమస్య, అల్జీరియా, కొరియా, ఇండోచైనా సమస్యలు యింకా పరిష్కారంకాలేదు. ఇవి అపరిష్కృతంగా ఉన్నంత కాలం ప్రపంచంలో ఉద్రిక్తత, యుద్ధ ఏర్పాట్లు తగ్గవు.

(2వ పేజీ చూడుడు)

డామ్ తెగడంవల్ల 100 మంది మృతి

మాడ్రిడ్, జనవరి 9

మధ్యస్పెయిన్‌లోని జామోరా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న డామ్ తెగడంవల్ల దాదాపు నూరు మంది మునిగి మరణించారని తెలుస్తున్నది. అయితే ఈవార్తఇంకా అధికారికంగా తెలియవచ్చబడలేదు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి వార్షికోత్సవాలు

డా॥ రాధాకృష్ణన్ అధ్యక్షతన ప్రారంభము

హైదరాబాద్, జన 10

ఈరోజు సాయంకాలము సాహిత్య అకాడమీ కార్యాలయమువద్ద (ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలో) ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రథమ వార్షికోత్సవాలు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ అధ్యక్షతన ప్రారంభమగుచున్నవి. ఎల్లుండి సాయంకాలము సాహిత్య అకాడమీ అధ్యక్షులైన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన కవిసమ్మేళనము జరుగగలదు. ఇందులో అకాడమి ఉపాధ్యక్షులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, అకాడమి సభ్యులు శ్రీ శివశంకర స్వామి, శ్రీ కాటూరు వేంకటేశ్వరరావు, శ్రీ శ్రీ, శ్రీ జాషువా, శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి, శ్రీ పూతలపట్టు శ్రీరాములు రెడ్డి, శ్రీ గడియారము శేషశాస్త్రి, శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు, శ్రీ దాశరథి, శ్రీ సి. నారాయణరెడ్డి, శ్రీ వేదుల సత్యనారాయణ శాస్త్రి, మొదలైన ప్రముఖాంధ్ర కవులు పాల్గొనగలరు.

ఈనాటి ప్రారంభ సమావేశములో సాహిత్య అకాడమి ఇటీవల ప్రకటించిన బహుమతిని, నన్నెచోడుని కవిత్వమును గూర్చి- ఉత్తమ రచనకు, రెండువేల రూపాయలను శ్రీ వేదము వేంకటరాయ శాస్త్రికి, ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ చేత యిప్పించుట జరుగగలదు.

సాహిత్య అకాడమి 1957 ఆగస్టు 7 వ తేదీనాడు రాష్ట్రపతి డాక్టరు రాజేంద్ర ప్రసాద్ చేత ప్రారంభించబడినది. ఆ సందర్భమున ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు సాహిత్య అకాడమి స్థాపన ఆవశ్యకతను, ఆశయాలను వివరించి యుండిరి. 1958 ఆగస్టు 7 వ తేదినాడు శ్రీ హుమాయున్ కబీరు అధ్యక్షతన సాహిత్య అకాడమి వారు ఒక రచయితల సమావేశమును జరిపి యుండిరి.

సాహిత్య అకాడమీప్రధాన రెండు మూడు నెలలలో సామెతల మరియు నుడికారాల సంపుటాలు ప్రకటితము కాగలవు. దీనితోపాటు నన్నయ పద ప్రయోగ కోశముకూడ సిద్ధము కాగలదు. అకాడమి గ్రాంథాలయమున ఒక మంచి గ్రంథాలయము నెలకొల్పు కృషి ప్రారంభమైనది. వృత్తి పదకోశమును సిద్ధముచేయు కృషికూడ చురుకుగా జరుగుచున్నది. గత మాసము అకాడమి ఉర్దూ రచయితల గద్య పద్య రచనలను రెండు సంపుటాలుగా ప్రకటించి, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ గారిచేత ఆవిష్కరింప జేసి యుండెను. సాహిత్య అకాడమి నుడికారాల సంపుటానికి శ్రీ నార్ల వేంకటేశ్వరరావు, సామెతల సంపుటానికి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రధాన సంపాదకులుగా నున్నారు. నన్నయ పద ప్రయోగ కోశానికి ప్రధాన సంపాదకులు శ్రీ అబ్బూరి రామకృష్ణారావు, వృత్తి పదకోశము పని డాక్టర్ బి. హెచ్. కృష్ణమూర్తి పర్యవేక్షణలో జరుగుచున్నది.

మరో పే కమిటిని వేయాలి

విద్యుచ్ఛక్తి శాఖ ఉద్యోగుల సంఘ అభ్యర్థన

హైద్రాబాద్, జనవరి 9

పే కమిటి సిఫారసుల అమలును ఆపుచేసి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఏర్పరచిన రెండవ పే కమిటి పద్ధతులలో రాష్ట్రేతర హైకోర్టు జడ్జి అధ్యక్షతన సరికొత్తగా మరో పే కమిటిని ఏర్పరచవలెనని హైద్రాబాద్ ఎలక్ట్రిసిటీ శాఖ ఉద్యోగుల సంఘం నేడు 12వ వార్షికసభ సందర్భంగా కోరినది.

ప్రభుత్వ మరియు క్వాసి ప్రభుత్వ ఉద్యోగులందరికి వేతనాలలో శాస్త్రీయ హెచ్చింపును అమలుపరచాలని గూడా కోరినది.

ఖమ్మంకలెక్టొరేట్ భవనం

రాష్ట్ర గవర్నర్ శంకుస్థాపన

ఖమ్మం, జనవరి 9

ఖమ్మం కలెక్టొరేట్ బిల్డింగుకు నేడు రాష్ట్ర గవర్నర్ భీమసేన సచార్ శంకుస్థాపనను చేశారు ఈ బిల్డింగు నిర్మాణ వ్యయం రు. 7 లక్షలు ఉండగలదని అంచనా. ఖమ్మం జిల్లా ఎగ్జిబిషన్‌కు గూడా గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు. అభివృద్ధి పనులలో ప్రభుత్వానికి ప్రజలు సహకారమివ్వాలని ప్రజలుఎక్కువపన్నులు చెల్లింపగలిగిన వారికి అధిక సౌకర్యాలను ప్రభుత్వంచేకూర్చ సాధ్యమవగలదనిసూచించారు వీరు.

సోషలిస్టుప్లానింగ్ వినా ఇతరమార్గంలేదు

ప్రజలు దృఢనిశ్చయంతో కష్టించి అభ్యుదయాన్ని సాధించాలని ప్రధాని నెహ్రూ

అళయంకర్ నగర్, జనవరి 9

నేటి మధ్యాహ్నం 3-10 నిముషాలకు భారత జాతీయ కాంగ్రెస్ 64వ మహాసభ ప్రారంభమైనది.

సభాకార్యక్రమం ప్రారంభమయ్యేముందుగా కాంగ్రెసు అధ్యక్షులు ఢేబర్ ప్రధాని నెహ్రూ కేంద్రహోం మంత్రి పంతీత్‌పంత్ కాశ్మీర్ ప్రధాని బక్షీగులామ్‌మహ్మద్ ఇతర కాంగ్రెస్ నాయకులు ఊరేగింపుతో వచ్చారు. ఈ సభకు 45వందల డెలిగేట్లు ప్రత్యేక ఆహ్వానితులు విదేశ ప్రతినిధులు వచ్చారు. సభ ప్రారంభ మవడానికి మూడుగంటల ముందే ప్రజలు వేలకొలది క్యూలలో నిలబడి నాయకుల రాకను వీక్షించారు. వీరినిసర్దడం పోలీసులకు కాంగ్రెసు సేవాదళ వాలంటీర్లకు కష్టమైపోయినది.

1928లో నాగపూర్‌లో కాంగ్రెస్ మహాసభ జరిగినప్పుడు సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించడానికి నిర్ణయం తీసుకొనబడి కాంగ్రెసుకు గాంధీజీ నాయకత్వం సంపూర్ణంగా స్వీకరింపబడి ఉండెను.

ఈతడవ ప్రజలు మహాసభ వేదికపైకి త్రోసుకొని రావడంవల్ల కార్యక్రమానికి కొంతసేపు అంతరాయం కలిగినది. ఢేబర్ తమ అధ్యక్షోపన్యాసాన్ని హిందీలో చేశారు.

కాంగ్రెస్ మహాసభలో ప్లానింగ్‌పై తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రధాని నెహ్రూ దేశ దారిద్ర్య నిర్మూలనకు సోషలిస్టు ప్లానింగ్ వినామనం ఇతర మార్గాన్ని త్రొక్కలేమన్నారు. గట్టి కృషిచేసి పారిశ్రామికాభ్యుదయాన్ని సాధించాలని కోరారు.

దృఢనిశ్చయంతోను ఆత్మవిశ్వాసంతోను ముందుకు పోవాలని ప్రపంచంలోని పెద్దపెట్టుబడి దారిదేశాలు సహితం మెల్లగా సోషలిజం వైపుకే వస్తున్నాయని ఐతే అవి పైకి మాత్రం దానిని వెల్లడి చేయడానికి జంకుతున్నాయని శ్రీ నెహ్రూ అన్నారు. సాంకేతిక విజ్ఞానాన్ని అభివృద్ధి పరచుకొని ఆణు విప్లవంలో ముందడుగు వేయాలని సూచించారు. ప్రధాని నెహ్రూ ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ. వి. చ్యవన్ బలపరచారు.

మహాసభ నేడు ప్లానింగ్‌పై ప్రతిపాదింపబడిన ఈ తీర్మానాన్ని ఆమోదించినది-

మానవునితో బాటు రాకెట్ ప్రయోగానికి నిర్ణయం

రెండు వారాలలో రాకెట్ నిర్మాణం ప్రారంభమవుతుందని అమెరికా ప్రకటన

వాషింగ్టన్, జన 9

భూమిచుట్టూ తిరగడానికి ఆకాశంలోనికి మనిషిని పంపించే నిమిత్తం ఒక రాకెట్ నిర్మాణానికి అమెరికా ప్రభుత్వం రెండువారాలలో పూనుకోవచ్చునని అధికారిక్యా తెలియవచ్చింది.

అయితే అది ఎప్పుడు పూర్తవుతుందో, ఎప్పుడు ప్రయోగించబడుతుందో వెల్లడించబడలేదు.

మానవుని 18 సార్లు భూమిచుట్టూ త్రిప్పిఅట్లాంటిక్ సముద్రంలో అతడు పడేలాచేసి అతనిని పట్టుకోవాలని ఈ ప్రయత్నంలో ఉద్దేశించ బడింది.

వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులసమ్మెనోటీసు

ఈనెల 21 నుండి

హైద్రాబాద్, జనవరి 9

తమ కోర్కెల అంగీకరించని పక్షములో మెడికల్ అండ్ హెల్త్‌డిపార్టుమెంట్ యొక్క మూడువేల ఉద్యోగులు ఈనెల 21 నుండి సమ్మె చేయ నిర్ణయించుకొన్నారు.

వీరు ఒకనెల క్యాజువల్ సెలవును జిల్లాలకు ఈ శాఖయొక్క రాజధాని ఉద్యోగుల తలాదారాల రద్దును ట్రెస్ సరఫరాను, టి. బి, అలవెన్సు కోరుచున్నారు.

భూమి పరిమితిపై కాంగ్రెసు నిర్ణయం

కాంగ్రెసువాది ఎవరూ విమర్శించకుండా చేయాలని శ్రీ దేవీసింగ్ చౌహాన్

విషయ నిర్ణయసభలో పలువురు సభ్యుల సూచనలు

అళయంకర్ నగర్, జనవరి 9

64వ కాంగ్రెస్సు మహాసభ విషయ నిర్ణయసభ భూసంస్కరణల భవిష్యత్ వ్యవస్థను గూర్చిన తీర్మానంపై నేటి ఉదయం చర్చను తిరిగి ప్రారంభించినది.

శ్రీ దోడతిమ్మయ్య (మైసూరు) పరిమితుల విధింపు అనంతరం అదనంగా లభించిన భూమిని పంచాయితీలకివ్వడంగాక భూములులేని కూలీలకు పంచాలని అన్నారు. శ్రీ ఆర్. ఎస్. పాండే (బొంబాయి) ప్రభుత్వపు తిండిగింజల వ్యాపారంవలన వినియోగదారునికి ప్రయోజనం కలగ గలదన్నారు. తీర్మాన ప్రతిపాదకుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం (మద్రాసు) రెండు అధికార సవరణల్నికూడా ప్రతిపాదించారు.

అందు మొదటి సవరణలో సభ్యుల సంక్షేమానికై గ్రామ సహకార సంఘాల్ని విస్తృతం చేయాలని కోరారు. పశు సంపద, చేపల పరిశ్రమల అభివృద్ధికి కూడ సంఘాలు కృషి చేయాలని ఆ సవరణలో సూచించబడింది.

రెండో సవరణలో పరిమితికి మించి ఉన్న భూమిని పంచాయితీలకు అప్పగించి గ్రామసహకార సంఘాలద్వారా దానిని నిర్వహించాలనిసూచించబడింది. ఆ సహకార సంఘంలో భూములులేని కార్మికులు, చిన్న రైతులు ఉండాలని పేర్కొన బడింది.

అయితే రెండు రకాల సహకార సంఘాలుండవా? - ఒకటి భూస్వాములతో కూడినది, రెండవది తీర్మానంలో ఉద్దేశించబడిన భూములులేని వారితో కూడినది - అని కొందరు సభ్యులు ప్రశ్నించారు.

ఈతీర్మానంలో భూ సంస్కరణకు విస్తృత ప్రాతిపదిక సూచించబడిందని శ్రీ సుబ్రహ్మణ్యం జవాబిచ్చారు. పరిమితుల్ని నిర్ణయించినతరువాత లభించే భూమి చాల ఎక్కువగా ఉంటే ఆ భూమిని సేద్యంచేయడానికి సహకార సంఘం ఉంటుంది. వివిధ అవసరాలకు అనేకసంఘాలు పనిచేయవచ్చు.

శ్రీ గోవిందరావ్ దేశ్‌పాండే (బొంబాయి) వ్యవసాయ విప్లవము ప్రశాంతంగాజరగాలన్నారు. శ్రీసి.ఎం. స్టైఫెన్ (కేరళ) భూసంస్కరణల శాసనాలనే గాక వాటి అమలును కూడ యీ సంవత్సరమే జరిపించాలన్నారు. కేవలం శాసనం చేస్తే సరిపోదన్నారు.

శ్రీ ఆర్. జి. దూబె [మైసూరు] అదనంగా ఉన్న భూమిని గ్రామ పంచాయతులకు గాక చిరకాలంగా ఆ భూమిని సేద్యంచేస్తున్న కౌలుదార్లకే యివ్వాలన్నారు. శ్రీమతి సావిత్రీదేవి నిగం (యు.పి.) తీర్మానంలో సూచించబడిన కమిటీ బంజరుభూముల్ని సాగులోకి తెచ్చే విధానాలను సూచించాలన్నారు.

పరిమితుల నిర్ణయం అత్యవసరమనీ యిప్పటికే యీ విషయమై చాల జాప్యం జరిగిందనీ శ్రీ నారాయణదాస్ (బీహార్) అన్నారు.

శ్రీ కడప కోటిరెడ్డి [ఆంధ్ర] సహకార సేద్యంవలన అధికోత్పత్తిని సాధించడం సాధ్యం కాదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

శ్రీదేవీసింగ్ చౌహాన్ (బొంబాయి) భూమి పరిమితిపై ఒక నిర్ణయం గయికొనబడిన తరువాత ఏ కాంగ్రెసు వాదికీ దానిని విమర్శించే హక్కుఉండరాదన్నారు.

భిలాయ్, రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీలు

ఈనెలాఖరునుండి రోజుకు వెయ్యిటన్నులఇనుము ఉత్పత్తి ప్రారంభం కాగలదని స్వర్ణసింగ్ వెల్లడి

రాయ్‌పూర్, జన 9

భిలాయ్ మరియు రూర్కెలా ఉక్కు కర్మాగారాలు ఈనెలాఖరునుండి రోజుకు వెయ్యి టన్నుల పిగ్ ఐరన్ ఉత్పత్తిని ప్రారంభించగలవని ఇనుము, ఉక్కుమంత్రి సర్దార్ స్వర్ణసింగు నేడిక్కడన్నారు.

ఈఫ్యాక్టరీలు ఒక్కొక్కటీ సంవత్సరానికి పదిలక్షల టన్నుల్ని ఉత్పత్తి చేయడానికి యింత వరకూ పనిచేసిన అనుభవం సరిపోగలదనే ఆశాభావాన్ని సర్దార్ స్వర్ణసింగు వెలిబుచ్చారు

మొదటి బ్లాస్టు ఫర్నేశ్

భిలాయ్ ఉక్కు కర్మాగారంలోని మొదటి బ్లాస్టు ఫర్నేశ్ రిపబ్లిక్‌దినం జనవరి 26 న పని ప్రారంభిస్తుందని తెలుస్తున్నది. అది పని ప్రారంభించిన 24 గంటలలోనే రోజుకు 1000 టన్నుల ఇనుము ఉత్పత్తి కాగలదు. వచ్చే సంవత్సరంనుండీ భిలాయ్ ఫ్యాక్టరీ ఉక్కును కూడ ఉత్పత్తి చేస్తుంది.

మైసూర్‌లో సోషలిస్టుపార్టీ శాసనోల్లంఘన ఉద్యమం

శిమోగా, జనవరి 9

ఈనెల 26 నుండి మైసూర్ లోతమ పార్టీ శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించగలదని ఈ రాష్ట్ర సోషలిస్టుపార్టీ చైర్‌మన్ ఎస్. గోపాలిగౌడ్ ప్రకటించారు.

పోలీస్ కాల్పులవల్ల ఇద్దరి మృతి

9 మందికి గాయాలు

గోరఖ్‌పూర్, జనవరి 9

ఈ నెల 7 వ తేదీన చెరకు తోటల పనివారల సమ్మె సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పులందు చాత్రెలా గ్రామంలో ఇద్దరు చనిపోయారు 9 మందికి గాయాలు తగిలినవి. ఈ సమ్మెలో మరో ముగ్గురికి గూడా గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది.

సంక్రాంతి తగ్గింపు ధరల అమ్మకం

15-1-59 వరకు మాత్రమే.

త్వరపడి వినియోగించుకొనుడు.

పట్టు చీరెలు చేనేత నూలు చీరెలపై

తగ్గింపు నూటికి $6^1/_4$ మొదలు $37^1/_2$ వరకు

బి. వెంకయ్య

(బెజుగం వెంకయ్య)

కింగ్స్‌వే, సికింద్రాబాద్. ఫోన్: 6848.

Laxmi & Co.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

గొప్ప నృత్య నాటకములు

ఆంధ్ర ప్రదేశ్ నాట్య సంఘం

తొలిమారుగా హైద్రాబాదులో ప్రదర్శిస్తున్నది.

అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన లిటిల్ బ్యాలెట్ టూర్స్ (బొంబాయి)

రామాయణాన్ని

10 జనవరి 1959 సాయంత్రం 6-30 గంటలకు

మరియు

మేఘదూత్

కాళిదాసు అమోఘ రచనను

11 జనవరి 1959 రాత్రి 8 గంటలకు

ఎగ్జిబిషన్ థియేటర్, హైద్రాబాద్‌లో ప్రదర్శిస్తున్నది.

ప్రవేశపు రేట్లు: రు. 10, 5, 3, 1.

టికెటు థియేటర్ వద్ద (ఫోన్: నెం. 5625)

ఎ. పి. నాట్యసంఘం, ఆఫీసువద్ద (ఫోన్: నెం. 6264) లభించగలవు.

దర్శించండి:-

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైద్రాబాద్.

1959 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 తేదీవరకు

(నేడు, రేపు పశుప్రదర్శనము)



విల్లిస్ జీపులు

మాడల్ సిజె 3 బి

ప్రయివేట్ సెక్టర్ కొరకు సులభమైన హాయిదా పద్ధతులపై లభించును.

డెలివరీ వ్యాన్లు మరియు స్టేషన్ వాగనులకు తగిన జీప్ స్టైలర్స్ అండ్ 118" వీల్ బేస్ విల్లీస్ ఛాసిస్‌లుకూడా స్టాకునుండి లభించును.

సంప్రదించండి:

ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రయివేట్ లిమిటెడ్.,

8571, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

ఫోన్: 6511. గ్రామ్: "లేమన్"

(K.P.)

వ్యవసాయ విషయాలు నాకేమీ తెలియవు

ప్రధాని నెహ్రూ ఒప్పుకోలు

అభయంకర్‌నగర్, జన 8

వ్యవసాయ విషయాలలో తనకు ప్రజ్ఞలేదనీ తన కాసమన్వయలను గూర్చిన అనుభవం కూడా లేదనీ ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న అంగీకరించారు. తాను గాని తన తండ్రిగాని ఎన్నడూ వ్యవసాయంచేయలేదనీ తాను చెప్పగలిగినది సాధారణాభిప్రాయ మేననీ ఆయన తెలిపారు.

భూ సంస్కరణలు- ఆహారోత్పత్తిని గురించిన ఎ-ఐ-సి-సి- ఉపసంఘ నివేదికను నిన్న కాంగ్రెసు విషయనిర్ణయ సభ లాంఛనప్రాయ సమావేశంలో 5 గంటలపాటు చర్చించిన సందర్భంగా నెహ్రూ పై విషయం తెలిపినప్పుడు అందరూ నవ్వుకున్నారు.

.....

పెదనంది పాడు కాల్వను మంజూరి చేయాలి

రెవిన్యూమంత్రికి విజ్ఞప్తి

[స్వ-వి-]

గుంటూరు, జనవరి 5

ఇటీవలఆంధ్రప్రదేశ్ రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు ఎ-పి-సి-సి- ప్రధాన కార్యదర్శి శ్రీ నూకల రామచంద్రారెడ్డి గారలు గుంటూరువచ్చిన సందర్భంలో వారికి క్రియుతులు తమ్మా రంగారెడ్డి [ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు] వనుకూరి రామలింగారెడ్డి, కె.ఎల్. మరియన్న, కొండా మస్తాను రెడ్డిగారలు పెదనందిపాడు కాలవను వెంటనే మంజూరుచేయుమనికోరుతూ విజ్ఞప్తిని అందజేశారు.

ఈ కాలవనిర్మాణాన్ని పూర్తిచేస్తే 75 గ్రామాలలోగల 8 లక్షల ప్రజలకు మంచినీటి సదుపాయం ఏర్పడుతుందనీ, అంతేగాక 1,25,000 ఎకరాలు అదనంగా సాగు అవుతవని, కాన దీని ఆవశ్యకత ఎంతో ఉన్నదనీ విజ్ఞప్తిలో తెలియజేయబడింది.

ఈ ప్రాంతంలో మెట్టపైరులు పండని కారణంగా రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారనీ, కావ వారి ఆర్థిక దుస్థితిని గుర్తించి, ప్రభుత్వ బుణాల వసూళ్ళకు వాయిదా ఇవ్వించుననీ ఆవ్రతంలో కోరబడింది.

మాజీ మ్యునిసిపల్ ఛైర్మన్, ప్రస్తుత మ్యునిసిపల్ కౌన్సిలరు, వదాన్యులు అయిన శ్రీ తూనుగుంట్ల వెంకట్రావు తమ రెండవ కుమార్తె చి॥సౌ॥ భారతీదేవిని స్వర్గీయ గుడివాడ రామమూర్తి ద్వితీయ కుమారులు చి॥ భారత మోహనరావునకిచ్చి జనవరి 1వ తేదీ ఉదయం 8 22లకు వివాహం జరిపించారు.

శ్రీయుతులు తూనుగుంట్ల వెంకట కృష్ణయ్య, పాత్తూరి రామచంద్రరావు, వేముల వెంకటేశ్వర్లుగారలు ఆహూతులకు స్వాగతమిచ్చారు. పలువురు ప్రముఖులు శుభసందేశాలను పంపారు.

రోడ్ కాంగ్రెసు ప్రతినిధుల గౌరవార్థం విందు కార్యక్రమం

హైదరాబాద్, జన 9

భారత రోడ్ కాంగ్రెసులోని వంతెనల కమిటీ, విద్యాకమిటీ మున్నగు విభాగాలు నిన్న సమావేశమై వివిధ అంశాలపై చర్చలుజరిపి కొన్ని నిర్ణయాలను గయికొన్నది.

రాష్ట్రప్రభుత్వం ప్రతినిధుల గౌరవార్థం విందు చేసింది- వారి గౌరవార్థం నిన్నరాత్రి సరోజినీ నాయుడు హాలులో వినోదకార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఆ వినోద కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హైవేస్ శాఖ డివిజనల్ ఇంజనీర్ శ్రీ ఎస్. శేషగిరిరావు కుమార్తె కుమారి సుబ్బలక్ష్మి భరతనాట్యం ప్రేక్షకుల్ని విశేషంగా ఆకర్షించినది. శేషగిరిరావు పెద్ద కుమార్తె కుమారి దుర్గాంబ, [బి-ఎ-] కర్నాటక గాత్రసంగీతంకూడ ప్రశంసనీయంగా ఉంది. తరువాత కుమారి దిల్‌రుస్ "సితార్", శ్రీ దవూద్ తబల, శ్రీ బాలాప్రసాద్ గౌడ్ ధ్వని అనుకరణకూడ అందరినీ ఆకర్షించినవి. బాలాప్రసాద్ గౌడ్ అన్నిరకాలధ్వనులను చక్కగా అనుకరించి ప్రేక్షకుల మన్ననల్ని పొందారు. కళాకారులందరకూ చీఫ్ ఇంజనీర్ దురానీ పతకాలు బంగారు పతకాలను బహూకరించారు.

శ్రీరాం ప్రవాసిన "కళారాధన" అనే సాంఘిక నాటకాన్ని హైదరాబాద్ లలితకళా సమితివారు ప్రదర్శించారు. ఈ నాటకానికి భారత రోడ్ కాంగ్రెసు మెరిట్ సర్టిఫికెటును ఇచ్చింది.

రోడ్ కాంగ్రెసు ప్రతినిధులు హైదరాబాదు ప్రజల ఆతిథ్యానికి ముగ్ధులమయ్యామని చెబుతున్నారు. హైదరాబాదులో చక్కటి ఉద్యానవనాలు పలువురుమాట్లాడటం తమకుఆశ్చర్యాన్నీ, సంతోషాన్నీ కలిగించినదని పంజాబునుండి వచ్చిన ఒకస్త్రీ డెలిగేటు అన్నది.

విళంబి సం॥ పుష్య శుక్ల॥ పాడ్యమి
ఉ 9.22 ఉపా వ 1-5
సా వ 5-20 మొ: 6.37 వరకు
(శాలివాహన శకము: 20-10-1880)
1959 జనవరి 10 శనివారము

మహాపురుషుడు గాంధీజీ

"ఈ తరములోని కొందరు వ్యక్తులు గాంధీజీని ప్రత్యక్షముగా చూచియున్నారు. కాని రాబోవు తరములవారు ఇతర మహాపురుషులతో పాటు గాంధీజీని కూడ లెక్కించి వారి జయంతి ఉత్సవమును జరుపుకొనుచుందురు. అప్పుడు దానికి ఒక విధానము ఏర్పడిపోవును."

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జనవరి 10
శనివారము

భారతదేశ ఐక్యత

నాగపుర పట్టణమునందలి అభయంకర నగరములో ఛత్రపతి శివాజి విగ్రహమును ఆవిష్కరించుచు ప్రధాన మంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ, మన దేశమును ఎదుర్కొనుచున్న ఉపద్రవమునుగూర్చి భారత ప్రజలను హెచ్చరించియున్నారు. ఈ ఉపద్రవము యీ నాడు క్రొత్తగా గోచరించుటలేదు. మన దేశ చరిత్రలోని పుటలను విప్పి, చూచినప్పుడు, యీనాటి నుండియేకాదు, అనేక సహస్రాబ్దాల నుండి మన దేశము యీ ఉపద్రవానికి గురియైనది. ఆ నాడు గ్రీసు నుండి దండయాత్రకు వచ్చిన అలెగ్జాండర్ చక్రవర్తి కాలమునుండి యీనాటి వరకును, యీ ఉపద్రవము మన దేశానికి అనేక కష్టనష్టాలను కలిగించినది. ఇంత ఘోరమైన ఉపద్రవము యేమియని ప్రశ్నించినప్పుడు వెంటనే, యెవ్వరైనప్పటికి యేమాత్రము వెనుకముందాడక అనైక్యత యని సమాధానము నిస్సందేహముగా చెప్పవచ్చును. విచ్ఛిన్నకర శక్తులు, అనైక్యత దేశములో చెలరేగి, తమ స్వార్థ ప్రయోజనాల కొరకు, సంకుచిత దురభిమానాలను ప్రేరేపించి, దేశానికి హాని గావించిన నిదర్శనాలు మన చరిత్రలో అడుగడుగున కనుపించుచున్నవి. ఇటువంటి సంఘటనలు మరల జరుగకుండునట్లుగా మనము జాగ్రత్త వహించవలసియుండును. ప్రాంతము, మతము, కులము, వర్గము, వర్ణము అను దురభిమానాల ఫలితముగా అనైక్యత చెలరేగి, విచ్ఛిన్నకర శక్తులు విజృంభించినచో ఎన్ని ప్రాజెక్టులు కట్టినప్పటికిని, ఎన్ని పరిశ్రమలు గారాలు స్థాపించినప్పటికిని, దేశాభివృద్ధికర ప్రణాళికలమీద ఎంత డబ్బు ఖర్చు చేసినప్పటికిని మన దేశ భవిష్యత్తు అంధకారబంధురమేనని ఘంటాపథముగా చెప్పవచ్చును.

భారత ప్రజల స్వాతంత్ర్య కాంక్షలు ఛత్రపతి శివాజీలో ప్రతిబింబించినవి ఆనాడు శివాజి ప్రారంభించిన స్వాతంత్ర్య సమరము ఇటీవల వరకు కొనసాగి, ఇంగ్లీషువారి నిష్క్రమణతో భారత దేశము పరదేశ పరిపాలనమునుండి విముక్తి పొందువరకు జరిగినది. ఈ స్వాతంత్ర్య సమరములోని ఘట్టాలను పరిశీలించినప్పుడు అనైక్యతనుగూర్చి మనము జాగ్రత్తపరచవలసిన అవసరము గోచరించుచున్నది. విచ్ఛిన్నకర శక్తుల పనుల వలన దేశము అపాయములో పడు ఉపద్రవమునుగూర్చి సకాలములో మనము కోలుకొనవలసిన ఆవశ్యకత వెల్లడియగుచున్నది. ఈ విగ్రహ ఆవిష్కరణ సందర్భమున ప్రధాన మంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ చేసిన ప్రసంగముయొక్క సారాంశము ఇదియే.

అఖిలభారత కాంగ్రెస్ సమావేశాల సందర్భమున యీ ప్రసంగము జరుగుట గమనించదగిన విశేషము. స్వాతంత్ర్య ప్రాప్తి తరువాత దేశములో త్యాగము, దీక్ష, శీలము సడలిపోవుచున్న నిదర్శనాలు కనుపించుచున్నవి. అధికారమునకై జరుగు పెనుగులాటలు క్లిష్ట సమస్యలను తెచ్చిపెట్టుచున్నవి. డబ్బు కొరకు, గొప్ప పదవులలోనున్నవారు అవినీతికి పాలగుచున్న ఉదాహరణలు, దేశము యెదుర్కొనుచున్న ఉపద్రవానికి సూచనలుగా నున్నవి. ఒక్కసారి అధికారములోనికి వచ్చినవారు తమ పదవుల శాశ్వతముగాఆక్రమించుకొని అనుభవించుట కొరకు చేయున్న కుట్రలు, తమకు పోటీ వత్తురేమోయని సమర్థత, శీలము కలిగినవారిని అణచివేయుటకు చేయుచున్న దుర్మార్గాలు యీ నాడు కాంగ్రెస్ సంస్థలో కనుపించుచున్నవి. ఈ దుర్మార్గాలను, కుట్రలను మనసులో పెట్టుకొనియే కాబోలు, భారత స్వాతంత్ర్యోద్యమానికి విజయవంతముగా నాయకత్వము వహించి, గడచిన పది సంవత్సరాలలో స్వతంత్ర భారతావనికి రూపురేఖలు దిద్దుచున్న శ్రీ జవహర్లాల్ నెహ్రూగారు విచ్ఛిన్నకర శక్తులనుండి, అనైక్యతనుండి దేశమునకు కలుగు ఉపద్రవమునుగూర్చి హెచ్చరించియున్నారు. ఈ దుర్మార్గాలను జూచియే, గత సంవత్సరము భారత ప్రధాని పదవీ విరమణ గావించి, రాజకీయ రంగము నుండి తొలగిపోవలెనను అభిప్రాయమునుకూడ వెల్లడి చేసియుండిరి. బాధ్యత గల పదవుల నాక్రమించుచున్న వారిలో హృదయ పరివర్తన కలుగవలెను. ఈనాటి ప్రధాన సమస్య ఇదియే.

యుగోస్లే-వియా ఉపాధ్యక్షునితో ఇంటర్వ్యూ

శ్రీ జయప్రకాశ్ కు నిరాకరించ ఒడలేదని క్వేడర్ వివరణ

హైదరాబాదు, జనవరి 9

శ్రీ జయప్రకాశ్ నారాయణ అమధ్య యుగోస్లేవియాలో పర్యటించినప్పుడు జైలులో ఉన్న పూర్వ ఉపాధ్యక్షుని కలవడానికి అనుమతి యివ్వలేదనడం సరికాదని భారతదేశంలోని యుగోస్లేవియా రాయబారి దుసన్ క్వేడర్ నిన్న నిజాం కళాశాల సాలారుజంగ్ హాలులో ప్రపంచ వ్యవహారాల భారతీయ కౌన్సిల్ హైదరాబాదుశాఖ ఏర్పాటుచేసిన సమావేశములో మాట్లాడుతూ అన్నారు.

ధేబర్ అధ్యక్షోపన్యాసం

(మొదటి పేజి తరువాయి)

పాకిస్తాన్‌తో సంబంధాలు

పాకిస్తాన్‌పట్ల భారతదేశం చాల స్నేహవైఖరిని కలిగి ఉన్నదన్నారు. అయినా పాకిస్తాన్ క్రోధవైఖరి విచిత్రంగాఉంది. మత తత్వం విభజించే శక్తి, జాతీయత ఐక్యతాశక్తి. వలస దేశాలు స్వాతంత్ర్యాన్ని పొందేముందు యీ సూత్రాన్ని గమనించాలి.

ఈ వ్యత్యాసమే కాశ్మీర్ సమస్యకు మూలం. కాశ్మీర్‌లోని ముస్లింలు భారతదేశంలో స్వేచ్ఛగా ఉండదలచినే భావానికి ఆస్కారంలేదు. ఇండో-పాక్ సరిహద్దు సమస్యను నెహ్రూ-నూన్ ఒప్పందం ప్రకారం పరిష్కరించాలన్నారు.

భారతదేశ ఔన్నత్యం

గత పది సంవత్సరాలలో భారతదేశం ప్రపంచ రాజ్యాలలో గౌరవ స్థానాన్ని సంపాదించినందుకు మనం గర్వించవచ్చునని శ్రీ ధేబర్ అన్నారు. పంచశీల సూత్రాలకు కట్టుబడిన సరిహద్దుల్ని జాగ్రత్తగా రక్షించుకొన్నది. సంస్థానాల లీనీకరణ, కాందిశీకుల పునరావాసం, ఫ్యూడల్ వ్యవస్థ రద్దు సమస్యల్ని జయప్రదంగా ఎదుర్కొన్నది- అభివృద్ధిఅవుతున్న ఆర్థికవ్యవస్థలో ఎన్ని అవరోధాలు ఏర్పడినా భారతదేశం ప్రపంచ మార్కెట్లలో క్రెడిట్‌ను పరిపోషిస్తూ ఆర్థికస్థిరత్వానికి ఖ్యాతి సంపాదించడం సంతృప్తికరమైన విషయమన్నారు.

సౌభాగ్యవంతమైన దేశ నిర్మాణానికి పంచవర్ష ప్రణాళికలు మైలురాళ్లవంటివన్నారు. వ్యవసాయం ప్రణాళికకు మూలం. ఆ మూలచట్రం బలహీనంగాఉంటే దానిపై బలమైననిర్మాణం సాధ్యంకాదు.

భారతదేశ పరిస్థితిపై శ్రీ ధేబర్ యీ క్రింది అభిప్రాయాల్ని వెలిబుచ్చారు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమయ్యే సరికి దేశ జనాభా 42 కోట్లకు పెరుగుతుంది- అందు గ్రామాలలో 34కోట్లు, పట్టణాలలో 8 కోట్ల మంది ఉంటారు. గ్రామాలలో రెండు శాతం, పట్టణాలలో 4శాతం చొప్పున జనాభాపెరుగుతుంది- ద్వితీయప్రణాళికాంతానికి నిరుద్యోగం పెరిగిపోతుంది శ్రామికజనులలో 70 శాతం వ్యవసాయంలో ఉన్నారు- అందులో 15.2 శాతం భూములులేని వ్యవసాయ కూలీలు, 15 శాతం కొద్దిపాటి భూమిగల కూలీలు- వారి వార్షికాదాయం 169 రూపాయలు. పారిశ్రామిక కార్మికుల వార్షికాదాయం రు- 265 ఈ కూలీలు మానవత్వాన్నికూడ వదులుకొని పనిచేస్తున్నారు.

ప్రజావసరాల్ని తీర్చాలి

ప్రజలకు పని చూపడంతో బాటు వారి మూల అవసరాలు, ఆహారం, విద్య, ఆరోగ్య, గృహ అవసరాలను తీర్చాలి. జరిగిన కృషికంటెజరగవలసినది ఎక్కువగా ఉంది. క్రిందిస్థాయి వారి పునరుద్ధరణ బాధ్యత గురుతరమయినది. వీరిఉద్ధరణ అంటే ధనికుల్ని అధముల్ని చేయాలని కాదు.

మానవుడు శక్తికొలదీ పనిచేయడానికి తగినవిధంగా అతనిని ప్రోత్సహించడం అవసరం అన్నివిధాలా సమర్థత ప్రతిభల్ని ప్రోత్సహించాలి-

కాంగ్రెసు కర్తవ్యం

కాంగ్రెసు పార్టీ కర్తవ్యం స్పష్టంగానేఉన్నది. ఇది మన శక్తికి తీవ్ర పరీక్ష. కాంగ్రెసు ప్రజలకు మంచి చేయాలంటే వ్యక్తిగత, వర్గ రాజకీయాలనుండి బయటపడి సంస్థను బలపరిచి అవిరళకృషిచేయడానికి, త్యాగాన్ని చేయడానికి అనుగుణంగా దాన్ని రూపొందించాలి. అప్పుడే ప్రజా సహకారాన్ని పొందగలం. సోషలిజం, వర్గతత్వంకలసి మనలేవు-

దేశసంపద అభివృద్ధి

దేశసంపద అభివృద్ధికిగాను కొంత వరకూ పూర్తయిన మన ప్రాజక్టుల నిర్మాణాన్ని పూర్తిచేసి పారిశ్రామిక శక్తిని పూర్తిగా వినియోగించుకోవాలి- అధికోత్పత్తిని సాధించిన వారికి బహుమతులిచ్చి ఉత్పత్తిని అధికం చేయాలి. ఆహారధాన్యాలు, బట్ట, ముడిసరుకుల ధరల్ని క్రమబద్ధం చేయాలి- దేశఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా వేతనాల వ్యవస్థను రూపొందించాలి- ఎక్కడ మిగులు ఉన్నదీ గమనించి సద్వినియోగం చేసుకోవాలి.

విద్య, వ్యవస్థీకరణ

సమీకృత విద్య అత్యవసర మన్నారు- విద్యావిధానం మనదేశ సాంస్కృతిక వైఖరికి అనుగుణంగా ఉండాలి- దేశఆర్థిక పరిస్థితులు, వ్యక్తి అవసరాలను గుర్తించాలి.

పార్టీలోనేగాక దేశంలో అన్ని రంగాలలో వ్యవస్థీకరణకూడ అత్యవసరమని శ్రీ ధేబర్ అన్నారు. సహకార కామన్వెల్తు ఆశయాన్ని నెరవేర్చాలంటే గ్రామ పంచాయతీ పరిపాలనా యూనిట్ కావాలి. గ్రామ సహకార సంఘం ఆర్థిక, వ్యాపార విభాగంగా ఉంటుంది. దీనిపైనే మిగిలిన నిర్మాణం ఆధారపడి ఉంటుంది. మూలచట్రం బలంగా ఉండటంపైనే పై నిర్మాణం బలంగా ఉంటుంది.

కాంగ్రెసుపార్టీ వ్యవస్థ

పార్టీని గురించి ప్రస్తావించి చురుకైన మండల్ కాంగ్రెసు కమిటీలతో నిర్మించబడిన బలమైన కాంగ్రెసుసంస్థ తన కళ్ళముందు కనిపిస్తున్నదన్నారు. అట్టిసంస్థ లేనిదే ఏ పని జరగదు. యువజన, మహిళా, సేవాదళ్, కార్మిక, కిసాన్, భూములులేని కూలీలు, కళాకారులు, ఆర్థిక పరిశీలన, పరిశోధనా, ప్రచురణ, హరిజన, నిర్మాణ తదితర రంగాలలో మండలి సంఘాలు పురోగమించాలి. అప్పుడే ప్రాతినిధ్యమైన గొంతు వినిపిస్తుంది. అప్పుడు వినడాని కెవ్వరూ నిరాకరించరు.

సంస్థ పరిస్థితి సరిగాలేదు

కాంగ్రెసుసంస్థ ఆదర్శమైన పరిస్థితిలో లేదని శ్రీ ధేబర్ అన్నారు. దానిని యింకా బలపరచాలి. చాలా చిక్కులు మనం కల్పించినవే. కాంగ్రెసులో గ్రూపులు లేనిచోట మరో పార్టీ ముందుకు రాలేదు. మన మంతా పరిస్థితిని గుర్తించి ముందుకు రావాలి. కొందరు ముందుకు రాకున్నా వేచిఉండటం జరగదు.

శ్రీమతి గోపికాబాయి స్వాగతోపన్యాసం

64వ కాంగ్రెసు మహాసభకు హాజరయిన ప్రతినిధుల్ని అంతకు ముందు ఆహ్వానిస్తూ ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి గోపికాబాయి కన్నంవార్ విదర్భ ప్రజల చారిత్రక, సాంస్కృతిక పరిస్థితిని సమీక్షించారు- భాషా వివాదాలు రేగిన యీ రోజులలో హిందూ, బౌద్ధ, జైన సంస్కృతులు విలీనమైన యీప్రదేశం నూతన సందేశాన్ని యివ్వగలదన్నారు-

38 సంవత్సరాల క్రితం వాగపూర్‌లో కాంగ్రెసు మహాసభ జరిగినప్పుడు మహాత్మాగాంధీ సహాయ నిరాకరణకు పిలుపు యిచ్చారనీ, స్వరాజ్యానంతరం దేశంసు రాజ్యపథంలో అభివృద్ధి చెందుతున్నదనీ అన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో విదర్భవీర్య హింసిన పాత్రను వివరించారు. వచ్చేకొన్ని సంవత్సరాలకు కాంగ్రెసు విధానాలను నిర్ణయించే గురుతర బాధ్యత యీ మహాసభ ముందున్నది. సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణాశయం ప్రకటించబడింది. అయితే ఏ దశలగుండా ఆ ఆశయాన్ని సాధించాలో యింకా స్పష్టపరచబడలేదు. కాంగ్రెసు గాంధీజీ సత్యం, శాంతి, అహింసా సందేశాల్ని ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకూ గొనిపోవాలని ఆమె అన్నారు. అణుయుద్ధం రాగల ప్రమాదం ఉన్న నేటి కాలంలో ఆ సందేశం విలువ అపారమైనది.

30 కొత్తరకం ధాన్యాలు

రష్యా రూపొందించిన వైనం

ఆల్మాఆటా, జనవరి 9

ఎకడమీషియన్ వావిలెంతిన్ కుక్మిన్ రూపొందించిన కొత్తరకం ధాన్యాలు కజకస్తాన్‌లో బెల్జియం భూభాగానికి సరిసమానమైనంత ప్రాంతంలో ఇప్పుడు సేద్యం చేయబడుతున్నాయి. ఆయన తన 35 సంవత్సరాల పరిశోధనా కాలంలో 30 వివిధ రకాల ధాన్యపు మొక్కలను రూపొందించారు. వాటన్నిటిలోకి బాగా ప్రఖ్యాతిని పొందినది "అక్మోలింకా" ధాన్యం. హెక్టర్ ఒక్కంటికి 20 మెట్రిక్ సెంట్నర్లు పండే యీధాన్యం వీడు భూముల్లో సేద్యం చేయబడుతున్నది.

ఈ మధ్య ఎకడమీషియన్ కుక్మిన్ వివిధ రకాల మొక్కలను అంటుకట్టి "తుర్కిలకం 2/51" అనే ఒక రకం ధాన్యపు మొక్కను రూపొందించారు. ఈ ధాన్యం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన "సినియం" ధాన్యంకంటే ఉత్తమమైనదిగా ఉంటుందని ఇప్పటికి లభించిన ఫలితాలను బట్టి తేలుతున్నది.

హిందీ వ్యాస రచన పోటీ

హైదరాబాద్, జనవరి 9

దక్షిణ భారత హిందీ ప్రచారసభ మద్రాసు సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. అర్- శాస్త్రి యిలా ప్రకటించారు:

హైస్కూళ్ళలో హిందీ నేర్చుకొనుచున్న విద్యార్థులలో ఉత్సాహమునెలకొల్పుటకుగాను దక్షిణ భారత హిందీ ప్రచారసభ, మద్రాసువారు కేంద్ర ప్రభుత్వము వారి ఆర్థికసహాయముతో విద్యార్థులలో ప్రత్యేక హిందీ వ్యాస రచన పోటీనడిపి పుస్తక రూపములో బహుమతులిచ్చుటకు నిర్ణయించినారు.

దక్షిణ భారతములోని నాలుగు ప్రాంతములకు చెందిన ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ హైస్కూల్ విద్యార్థులందరును పోటీలో పాల్గొనవచ్చును.

'విద్యాసంస్థలలో బోధనా భాష' లేక 'విద్యార్థులు, సమాజసేవ' అను విషయమును గురించి ఫుల్ స్కేపు కాగితముపై ఒక వైపున నేవ్రాసివంపవలయును. వ్యాసము 8 పేజీలకు తగ్గకుండా 10 పేజీలకు మించకుండా ఉండవలయును. వ్యాసములకు క్రమముగా 50,30,20 రూపాల విలువజేయు హిందీ పుస్తకములు బహుమతులుగా పంపబడును.

వ్యాసములనరిజిష్టరుపోస్టుద్వారా 1959 సం. ఫిబ్రవరి 15వ తేదీలోగా చేరులాగున సంయుక్త కార్యదర్శి దక్షిణ భారత హిందీ ప్రచారసభ, త్యాగరాయనగర్, మద్రాసు-17 చిరునామాకు పంపవలెను.

విద్యాస్థాయిని అధికం చేయడానికి కృషి

విద్యావేత్తలకు రాష్ట్రపతి విజ్ఞప్తి

బొంబాయి, జన 9

ఇతర వృత్తులకువలె అధోగతిలో పడిన విద్యాస్థాయిని హెచ్చించి దేశాన్ని గౌరవించి, తాము చదివిన సంస్థలకు గౌరవాన్ని తేగల ఉత్తమమయిన విద్యార్థుల్ని సృష్టించవలసిందిగా విద్యావేత్తలకు రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

బొంబాయి హెడ్ మాస్టర్ల సంఘ రజతోత్సవాలను ప్రారంభిస్తున్న రాష్ట్రపతి విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యము, విద్యాస్థాయి దిగజారుడు గురించి యిటీవల చాల విమర్శలు బయలుదేరినవన్నారు.

వీటికి కారణాలను విద్యార్థులలో వెదకడం గాక పరిస్థితులలో కనుగొనడానికి ప్రయత్నిస్తే విద్యాస్థాయిని పెంచడం తేలికవుతుందని రాష్ట్రపతి అన్నారు. పరిసరాలనుబట్టి విద్యార్థుల ప్రవర్తన ఆధారపడి ఉంటుందని ఆయనన్నారు.

అంతకు ముందు సంఘాధ్యక్షుడు సర్దార్ లక్ష్మణ్ సింగ్ ప్రసంగించారు. గవర్నర్ శ్రీ ప్రకాశ్, మేయర్ మిరాజ్‌కర్, బొంబాయివిద్యామంత్రి హితేంద్రదేశాయ్ ప్రభృతులు హాజరయిన వారిలో ఉన్నారు.

బొంబాయికి రాక

ఐదు రోజుల పాటు బొంబాయి రాష్ట్రములో పర్యటించే నిమిత్తం రాష్ట్రపతి ప్రత్యేక రైలులో నిన్న రాత్రి బొంబాయికి వచ్చారు. గవర్నర్ ప్రకాశ్, ఆర్థికమంత్రి డా॥ జీవరాజ్ మెహతా ప్రభృతులు స్వాగతమిచ్చారు. బొంబాయిలో తీరికలేని కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొని జనవరి 13 వ తేదీ ఉదయం రైలులో న్యూఢిల్లీకి బయలుదేరుతారు.

బియ్యం, వడ్లమీద పన్ను తగ్గింపు

హైదరాబాద్, జన 8

ఆంధ్రప్రదేశ్ సాధారణఅమ్మకాల చట్టంలోని 5వ సెక్షన్ క్రింద 8వసబ్ సెక్షన్ క్లాజు క్రింద విధించే పన్ను బియ్యం, వడ్ల విషయంలో యీ రాష్ట్రంలోనూ యీ రాష్ట్రంలోనే వినియోగమైన యెడల రూపాయికి 8 నయాపైసలకు తగ్గిస్తూ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఈ తగ్గింపు రేటు వర్తించాలనే విషయం రుజువు చేసికోవలసిన బాధ్యత వర్తకునిదే. వడ్లు మరలోవేసి బియ్యంగా మార్చినందు వల్ల మాత్రమే రాష్ట్రంలో వినియోగమైనట్లు పరిగణించబడదు.

.....

ఆర్యసమాజ్, ఆర్యప్రతినిధి సభల వివాద పరిష్కారం

హైదరాబాదు, జనవరి 9

ఆర్యప్రతినిధిసభకు సుల్తాన్ బజార్ ఆర్యసమాజ్‌కు మధ్యగల విభేదాల్ని సమన్వయ పరచడానికి ఒక కమిటీని నియమించాలనే సభ నిర్ణయానికి సమాజ్ అధ్యక్షుడు కెప్టెన్ సూర్యప్రకాష్ అనుకూలంగా లేరు.

ఈ వివాదంలో భాగస్వామియైన సభ నియమించే ఏ ట్రిబ్యునల్‌నూ నమ్మలేమని ఆయనన్నారు.

వేలం అమ్మకము

దిగువ పేర్కొనబడిన వివరముల ప్రకారము సౌత్‌చాందా ఫారెస్టు డివిజన్ యొక్క రాలిన ఆకులను 1959 జనవరి 14 & 15 తేదీలలో, బొంబాయి రాష్ట్రములోని సౌత్‌చాందా డివిజన్, డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ కార్యాలయములో ప్రతిరోజు ఉ॥ 11-0 గం॥ నుండి వేలం వేయబడును.

(1) ధాబారేంజ్ యొక్క చెండుఆకుల 1 నుండి 8 యూనిట్లు
(2) మార్కండరేంజ్ యొక్క ,, ,, 9 నుండి 12 యూనిట్లు
(3) భమ్‌రగర్ రేంజ్ యొక్క ,, ,, నెం. 20 యూనిట్
(4) ఆహేరి, రేపనపల్లి రేంజ్‌ల యొక్క ,, 22, 24 నుండి 27 యూనిట్లు
(5) సిరొంచ రేంజ్ యొక్క ,, ,, 28 నుండి 33 యూనిట్లు
(6) నాందేడు జిల్లా రాజూరారేంజ్ ,, ,, 34 నుండి 39 యూనిట్లు

పూర్తివివరములకు దిగువ కార్యాలయములో సంప్రదించండి:

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
చాందా
తే॥ 8-12-58 సౌత్‌చాందా డివిజన్.

దివాన్‌దేవిడివద్ద 11-1-59 ఉ॥ 10-0 గం॥

గొప్ప వేలం

రంగూన్ టేక్ దూలములు, రాట్టర్లు, తలుపులు, కిటికీలు, గర్డర్లు, మంగుళూరు కవేలీలు, పాబాద్ రాళ్ళు, ఖాళీ నూనెపీపాలు మరియు నిర్మాణాత్మకమైన వేలాది వస్తువులు, ఫర్నిచర్, క్రాకరి, డ్యూరీలు, సైకిళ్ళు, మిలిటరీలో ఉపయోగించబడిన ఫర్నిచర్, 1938 మోడల్ సెడన్ 60 హెచ్. పి. ఫోర్డు మోటారు ఒకటి మరియు వేలాది యితర వస్తువులు వేలంవేయబడును.

10-1-1959 న తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్, ఫోన్. నెం. 5111.

మీరు వెచ్చించు రూపాయివల్ల

రు. 25 000, రు. 10,000, రు. 5,000

లేక

మొత్తము విలువ రు. 85,000, గలిగిన 185 బహుమతులలో ఒకదానిని సంపాదించవచ్చును.

పై బహుమతులలో ఏ ఒక్కదానిని గెలుచుటకు 188 అవకాశములు గలవు.

హైదరాబాద్ పాలిటెక్నిక్ రాఫిల్ యొక్క ఒకరూపాయిటికెట్‌ను నేడే కొనండి.

టికెట్లు అమ్ముదలంట్లకు మొత్తము విలువ రు. 15,000 గల బహుమతులు మరియు అదనముగా మంచి కమీషను దొరుకును.

టికెట్లు స్థానిక ఏజంట్లను లేక రాఫిల్ కమిటీ కార్యాలయం, స్టోన్ హౌస్, సైఫాబాద్, హైదరాబాద్-4 నుండి లభించును.

ఏజంట్లు టికెట్ పుస్తకములను కమిటీ కార్యాలయమునుండి లేక:- ముఖ్య కేంద్రములలోగల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీల నుండి, ఆంధ్ర బ్యాంకులు మరియు కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్- చిత్తూర్ నుండి పొందవచ్చును.

(saba)

అద్భుతమైన 8 వ సంయుక్త వారము

ప్రతివారు ఆనందించవలసిన ఉత్తమ చిత్రము.

జయంతీవారి

పెళ్లినాటి ప్రమాణాలు

తా:- నాగేశ్వరరావు, జమున, రాజసులోచన, రమణారెడ్డి, యస్. వి. రంగారావు,

దీపక్ మహల్ & ప్యారడైజ్
హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-15, 6-0 & 9-15 గం॥

జరాజేశ్వరి - వరంగల్.

(Cima) నవయుగ రిలీజ్.

బి.ఓ.బి. వారి 3 సంవత్సరాల

స్పెషల్ సేవింగ్స్ సర్టిఫికెట్లలో మీడబ్బు పెట్టుబడిపెట్టండి

* ఆరు నెలల కొకసారి వడ్డీ తీసుకొనవచ్చును.
* పరిపక్వతాకాలమునకు ముందే, అంతవరకు చేరిన వడ్డీ నష్ట పోకుండ, మీ పొమ్ము వానను తీసుకొనవచ్చును.
* సామాన్యమైన వడ్డీ రేటుకు అప్పులు తీసుకొనవచ్చును.
* రు 50, 100, 500, 1000 మొత్తాలలో లభించును.

పూర్తి వివరాలు మీ సమీపమున గల బ్రాంచీలో అడగండి.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లిమిటెడ్, మద్రాసు

చైర్మన్ ఎం. సిలి. ముత్తయ్య — జనరల్ మానేజరు ఏ. పి. దొరైకన్ను

108466

మహత్తరమైన 8 వ వారము

Cecil B. DeMille's

THE TEN COMMANDMENTS

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్.

ఫోన్: 6555.

నేడు 2 ఆటలు: సా॥ 5-0, 9-15 గం॥

అద్భుతమైన 6 వ సంయుక్తవారము

నటీనటులు :- * కృష్ణకుమారి, * బాలయ్య, * గుమ్మడి, * రాగిణి.

సాగర్ హైద్రాబాదు — రాజేశ్వర్ సికింద్రాబాదు

మరియు మార్కండేయ - వరంగల్.

(Trupix) (ఛమ్రియారిలీజ్)

అద్భుతమైన 4 వ సంయుక్త వారము.

పారిజాత పిక్చర్స్ వారి

ఫిర్ సుభహ్ హోగి

తా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్, ముబారక్, లీలాచిట్నీస్, జగదీష్‌సేథి,

నిర్మాత & దర్శకుడు: రమేష్‌సైగల్.

రెండు థియేటర్లయందు ఉ॥ 10-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు మరియు ఆటల సమయంలో హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

ఒకే ప్రాయము: రాయల్ హైద్రాబాద్. & లిబర్టి హైద్రాబాద్.

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

మార్షల్ టిటోకు 16 తేదీన పౌరసన్మానం

హైదరాబాద్, జనవరి 9

హైదరాబాద్, సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్లు రాష్ట్ర రాజధానికి రానున్న మార్షల్ టిటోకు గౌరవార్థం జనవరి 16 వ తేదీన పౌర సన్మానం చేయనున్నవి.

హైదరాబాద్ మేయర్ శ్రీకృష్ణ స్వామి ముదిరాజ్, శ్రీమతి సుశీలా దేవివర్మ ప్రభృతి ఐదుగురు కార్పొరేటర్లతో ఆహ్వాన సంఘం ఏర్పడింది. పౌరసన్మానానికి రు. 4,500 కేటాయించబడింది. అందు మూడింట రెండు వంతులను భారతప్రభుత్వం యిస్తుంది.

చదరంగంలో రాష్ట్ర ఛాంపియన్ మహ్మద్ హుసేన్ పరిగణన

హైదరాబాద్, జన 8

గతరాత్రి ముగిసిన వై-ఎం. సి. ఏ. చదరంగం ప్రథమ వార్షికపోటీలో మహ్మద్ హుసేన్ రాష్ట్ర ఛాంపియన్ గావచ్చాడు.

క్రీయుతులు సి. భాపిరాజు, ఆర్. వి. ఎస్. మూర్తి, సయ్యద్ హసన్ అలీ వరుసగా ద్వితీయ, తృతీయ, చతుర్థ స్థానాల్ని పొందారు.

రాయిబంకట్ ప్రసాద్ బహుమతుల్ని పంచిపెట్టారు.

వై-ఎం.సి-ఏ. ఛెస్ క్లబ్ కార్యదర్శి శ్రీ భాపిరాజు తన నివేదికలో అంతర్జాతీయ స్విచ్ విధానంలో జరిగిన యీ టోర్నమెంటులో 28 గురు ఆటగాండ్లు పాల్గొన్నారని చెప్పారు.

.....

రైల్వే సిబ్బందికి సంచార గ్రంథాలయాలు

న్యూఢిల్లీ, జన 8

చిన్న చిన్న రైల్వేస్టేషన్‌లలోని సిబ్బందికి గ్రంథాలయ సౌకర్యాలను విస్తరింపచేయడానికి సంచార గ్రంథాలయాలను ప్రారంభించాలని రైల్వే బోర్డు వివిధ రైల్వేపాలక శాఖలను కోరింది. ఈ గ్రంథాలయాలను ప్రస్తుత రైల్వే ఇన్‌స్టిట్యూట్లకు అనుబంధముగా గాని స్వతంత్రంగాగాని నిర్వహిస్తారు. ఈ ఇన్‌స్టిట్యూట్లలోని గ్రంథాలయాలలో ప్రాంతీయ భాషాగ్రంథాలను తగినన్ని ఉంచేటట్లు చూడాలని కూడా రైల్వేబోర్డు కోరింది.

ఈశాన్యరైల్వేలో సంచారగ్రంథాలయానికి సమస్తిపూర్ స్టేషన్ లో యిటీవలే బీహార్ ముఖ్యమంత్రి శ్రీ ప్రారంభోత్సవం చేశారు.

రమ్యమైన 2 వ వారము

గోల్డెన్‌ముపీస్ వారి అద్భుత చిత్రం

"టాక్సి 555"

తా॥ ప్రదీప్‌కుమార్, షకీలా మహీపాల్, అజ్రా, (మదర్ ఇండియా ఖ్యాతి) లలితాపవార్, సుందర్, మారుతి.

దర్శకుడు: లేఖ్‌రాజ్ బాఖ్రి.

సంగీతం: సర్దార్ మాలిక్.

అశోక్ హయిద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

విజయా విడుదల.

(Trupix)

భాషావివాదంలోని అంతరార్థం

శ్రీ ఉపేంద్రనాథ అశ్క సన్మానసభలో ప్రసంగాలు

[స్వ-వి-]

గుంటూరు, జన 7

"స్వతంత్రం సాధించుకున్న భారత దేశం స్వతంత్రమైన భావాలతో స్వతంత్రమైన భాషను రూపొందించుకొని స్వతంత్ర సాహిత్యాన్ని నిర్మించుకోవాలి. ఇందులకు అన్నిప్రాంతములలోని సాహిత్యవేత్తలు సమగ్ర కృషి చేయాలి" అనియిక్కడ ఆంధ్ర సంసత్ వారు హిందూ కాలేజి హైస్కూలు సరస్వతీ సదనంలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ భారతప్రభుత్వము వారిచే హిందీప్రచారం నిమిత్తం పంపబడి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటన చేయుచున్న శ్రీ ఉపేంద్రనాథ్ "అశ్క" ప్రబోధించారు. ఈ సభకు భారత ప్రభుత్వ సీనియర్ మార్కెటింగు డెవలప్‌మెంటు ఆఫీసర్ సర్దార్ ప్రతాప్ సింగు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ హిందీ విద్యాశాఖాధికారి డాక్టరు ఐ. పాండురంగరావు శ్రీ అశ్క భాషాసేవను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

సంసత్ కార్యదర్శి శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రి స్వాగతమిచ్చారు.

శ్రీ పిళిపాటి సూర్యనారాయణ "భాను" పరిచయ వాక్యముల పలికి ఆంధ్రసంసత్ తరపున శ్రీ అశ్కకు సన్మానపత్రం సమర్పించారు. అందులో హిందీభాష స్వయంసమర్థంకావాలంటే అన్యభారతీయభాషా సరససమన్వయం ఎంతైనా అవసరమని హిందీ ప్రాంతీయ దోషములను పోగొట్టుకొని సార్వదేశికరూపం దాల్చినప్పుడే చక్కని రాష్ట్రభాషగా గణనీయం కాగలదన్నారు.

"సంసత్" అధ్యక్షులు శ్రీ కర్పూరపు రామకృష్ణమూర్తి సంసత్ పక్షాన శ్రీ అశ్కకు పండిత శాలువ బహూకరించారు. డా॥ ఐ. పాండురంగ రావుకూడా ప్రసంగించారు.

తరువాత శ్రీ ఉపేంద్రనాథ్ అశ్క సమాధానమిస్తూ ఇంగ్లీషు, ఉర్దూ భాషలు చక్కగా తీర్చిదిద్దబడిన భాషలైనప్పటికి మన పూర్వపు దాస్యమును అవి జ్ఞప్తికి తెస్తుంటాయని స్వతంత్ర భారతం స్వతంత్ర భావములలో స్వతంత్ర భాషను పటిష్ఠం చేసుకొని స్వతంత్రసాహిత్యాన్ని నిర్మించుకోవాలనిహిందీఅన్నిభాషాభావాలను స్వీకరించక తప్పదని, దేశాభివృద్ధితో పాటు భాషాభివృద్ధి సాహిత్యాభివృద్ధి సాధించటానికి అన్నిభాషల సహకారము కావాలని స్పష్టంచేశారు.

పిమ్మట సభాధ్యక్షులు సర్దార్ ప్రతాప్‌సింగుప్రసంగిస్తూ భాషావివాదము మరల రేకెత్తినందులకు తమ విచారంప్రకటించి ఇదివరలో రాజులు ఒకరితోఒకరు కలహించి ఇతరరాజుల నావ్వానించిన కారణంగా మనము మొన్నటివరకు పరపాలనలో దాస్యం అనుభవించామనీ అలాగే భాషావివాదము వలన మరల పరాయి భాషైన ఇంగ్లీషును సింహాసనంమీద కూర్చోపెట్టటం దేశానికి జాతికి అవమానము అన్నారు. దక్షిణాదివారు స్వతంత్ర భారతానికి మొట్టమొదటి గవర్నర్ జనరల్‌ను యిచ్చారనీ బెంగాల్ దేశం రాష్ట్రగీతాన్ని ప్రసాదించిందనీ, అలాగే పంజాబ్ జాతీయదుస్తులనందించిందనీ అన్నిప్రాంతాలవారూసమగ్ర భారతీయ వికాసానికి తోడ్పడవలసిన అవసరం ఎంతయినా కలదన్నారు. దక్షిణాదివారు హిందీ నేర్చుకోలేదంటే ఎవరూ నమ్మలేని విషయమనీ, ఇంగ్లీషువారికంటే కూడా బాగా ఇంగ్లీషు మాట్లాడేవారు హిందీవారి కన్న కూడ చక్కని హిందీ మాట్లాడగలరనీ అయితే ఉద్యోగ విషయాల్లో హిందీవారికి తమకన్న ఎక్కువ సావకాశాలు కలుగుతాయేమోననే భయమే మరల ఈ భాషా వివాదం లేవతీయటంలోని అంతరార్థంగా కనుపిస్తున్నదన్నారు. నిర్బంధమయిన కాలపరిమితి లేకుండా సహజంగా అందరి సౌహార్దంతో హిందీభాష వృద్ధిపొంది అందరి ఆదరంతోనే రాష్ట్ర భాషగా రూపొందగలదనీ ఆశించారు. శ్రీ అశ్కవంటి మహాకవిని గౌరవించు సదవకాశం పొందిన ఆంధ్రసంసత్ కార్యకర్తలను అభినందించారు.

శ్రీ పిళిపాటి సూర్యనారాయణ గారు వందనముల సమర్పించారు.

---...

శ్రీ మహావీర్ త్యాగి అధ్యక్షతలో పార్లమెంట్ నియమించిన ప్రత్యేక పన్నుల విచారణ సంఘం జనవరి 12, 13 తేదీలలో హైదరాబాదు జూబిలీహాలులో సమావేశమౌతుంది

.....

కాశ్మీర్ ప్రభుత్వ పరిక్రమల మంత్రి శ్యామలాల్ స్వరూప్ నిన్న సాయింత్రం అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనాన్ని తిలకించి వివిధ స్టాల్సును చూశారు. ఏర్పాట్లను ప్రశంసించారు.

బావుల సబ్సిడీ పథకం

హైదరాబాద్, జన 8

1958-59 సంవత్సరంలో రాష్ట్రం మొత్తంమీద 2298 బావులను త్రవ్వే పథకం లోగడ ప్రభుత్వం మంజూరు చేసింది. దీని ఖర్చు అంచనా 17.2 లక్షలు. యింకా 3.44 లక్షలు మంజూరు చేయవలసిందని రెవిన్యూబోర్డు కోరింది. యిది కాక అదనంగా 1-90 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. అంటే 1958-59 సంవత్సరంలో అదనంగా 712 బావుల కోసం ప్రభుత్వం మొత్తం రు. 5.34 లక్షలు మంజూరు చేసింది.

ఈ పథకం క్రింద ఋణాలదరఖాస్తులు స్వీకరించే గడువు 28-2-59 వరకు పొడిగించబడింది. ఈ712బావుల జిల్లావారీ వివరాలు:

కృష్ణా 20, వరంగల్ 30, చిత్తూరు 95, విశాఖ 40, కడప 40, నెల్లూరు 25, మహబూబ్‌నగర్ 15, హైదరాబాదు 20, అనంతపురం 50, కర్నూలు 30, కరీంనగర్ 92, మెదక్ 40, శ్రీకాకుళం 75, తూ-గో. లేవు, గుంటూరు 30, నల్గొండ 30, నిజామాబాద్ 30, ఆదిలాబాదు 20, ప-గో 10, ఖమ్మం 20-

---

శంకరంపల్లి మార్కెటులో అసౌకర్యాలు

[ఒ-వి-]

శంకరంపల్లి, జన 9

సంగారెడ్డి తా॥ మెదక్ జిల్లా శంకర్‌పల్లిలో సర్కారు మార్కెట్టు ఏర్పాటయి ఉన్నది. ఈ అంగడిలో ప్రతి ఆదివారము సంత, ప్రతిరోజు సాధారణ వ్యాపారము జరుగుచున్నవి. రైతులవద్దనుంచి మార్కెటు దారులు పైకము సరిగా వసూలుచేసుకొందరు, కాని రైతుల సహాయార్థం డబ్బు వినియోగించుటలేదు. పశువులకు నీటి సౌకర్యమసలే లేదు. అచటి పరిస్థితిని పరిశీలించినచో మార్కెటు వ్యాపారము గందరగోళముగానున్నది. మార్కెటులోని మెంబర్లు ప్రజల ఎన్నికవలన వచ్చిన వారు కారు. ఇప్పుడు రైతుల పైకము మార్కెట్టులో నిలువ వున్నట్లు తెలియున్నది ప్రభుత్వము వారు ఈ సంగతిని గుర్తెరింగి పశువులకు నీళ్లవసతి ఏర్పాటు త్వరలో చేయగలరని ఇచట ప్రజలు కోరుచున్నారు. మల్టీపర్పస్ సొసైటీ వారు ఆరునెలల నుంచి నిర్మించిన దుకాణమును తెరువక మూసియుంచుటచే ప్రజలకు అసౌకర్యము కలుగుచున్నది కూడా.

---...

తృతీయ యోగవ్యాయామ శిక్షణ శిబిరము

విజయవాడ, జన 9

విజయవాడలో 17-1-59తేదీ శనివారం ఉదయంనుండి 28-1-59 తేదీ సోమవారము రాత్రివరకు మొత్తము పదిరోజుల పాటు యోగవ్యాయామ శిక్షణశిబిరము జరుగును. ఇందు పురుషులకు యోగాసనములు, సూర్యనమస్కారములు, ఆరోగ్య రక్షణ విధానములు సుప్రసిద్ధ యోగ సాధకులచే నేర్పబడును. శ్రీ డాక్టరు ఆచంట లక్ష్మీపతి, శ్రీ సి. భానుమూర్తి, శ్రీ సంపత్కుమారాచారి, ఆచార్య శ్రీ గర్రె వీరరాఘవగుప్త మున్నగు అనేక మంది యోగవ్యాయామ ప్రచారకులు శిబిరములో యుండి ఉపన్యాసములిచ్చుచు యోగసాధనల నేర్పెదరు. శిక్షణపొందదలచినవారు ఈక్రిందిచిరునామాకు వ్రాయవలెను.

కొలిపాక ఆదినారాయణశర్మ, కార్యదర్శి అఖిలాంధ్ర యోగవ్యాయామ పరిషత్ విజయవాడ 1.

.....

యు. పి. కాంగ్రెసు శాసన సభ్యురాలి మృతి

వారణాసి, జన 8

ఉత్తర ప్రదేశ్ శాసన సభ్యురాలు శ్రీమతి సజ్జనదేవి మహానత్ (48) నేటి ఉదయం 7 గంటలకు చనిపోయారు- ఆమె ప్రముఖ కాంగ్రెసు నాయకురాలు.

.....

పౌర వారోత్సవానికి కమ్యూనిస్టుపార్టీ సహకారం

హైదరాబాద్, జన 9

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌తో పౌరవారోత్సవాల్ని జయప్రదం చేయడానికి సహకరించవలసిందిగా హైదరాబాదు నగర కమ్యూనిస్టుపార్టీ వార్డు కమిటీలకు ఉత్తర్వు చేసింది. ప్రజావసరాల్ని మేయర్ దృష్టికి తేవాలని కూడ వార్డుకమిటీలు కోరబడినవి.

...—

పోలీసు కాల్పుల్లో ఒకని మృతి 14 గురికి గాయాలు

గోరఖ్‌పూర్, జనవరి 8

ఖజేలా అనుచోట చెరకు ఉత్పత్తిదారుల సమ్మె సందర్భంగా గుమిగూడిన జనసమూహాన్ని చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరుపగా ఒకరు చనిపోయారు, 14మందిగాయపడ్డారు.

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం, జనవరి 11

ఉ॥ 6-30 సుప్రభాత్ (క), 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 "సుప్రభాతమ్" సంస్కృత కార్యక్రమము (మద్రాసు నుండి కిలే), 7-30 శంకర్: సితార్, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15హిం-వా, 8-30శంకర్: సితార్ 8-45 పిల్లలకొత్త ఉర్దూపాటలు (ఎ క) 9-00 పిల్లల కార్యక్రమము (ఉర్దూ), 9-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 ఫిల్మిగీత్ (క); 1-00 వాద్యగోష్ఠి (మద్రాస్ నుండి కిలే), 1-30 ప్రాక్టిక్ సుగమ్‌సంగీత్ (ఎ.క) 1-50 తె-వా, 2-00 శాస్త్రీయసంగీత్ (ఎ.క), 2-10 ఉ-వా, 2-20 పిల్లల కార్యక్రమము (విజయవాడ నుండి కిలే). 3-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి", 7-00 తె-వా, 7-15కన్నడ భావగీతాలు (క), 7-30 "రేడియో వార్తావాహిని" (విజయవాడ నుండి కిలే), 7-40 చిత్రసీమ (క), 8-00 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్ (ఎ.క); 8-30 నేటి పమస్యలు, 8-50 సుగమ్ సంగీత్ (ఎ.క), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 సుగమ్‌సంగీత్ (ఎ.క), 10-00 భక్తిరంజని (విజయవాడనుండి కిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వరె 8.45 ప్రసార సమాప్తి.

9-00 వాద్యగోష్ఠి తెలుగుపాటలు (ఎ క), 9 [illegible] ప్రసార సమాప్తి

30.88మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వరె, 2-10 శాస్త్రీయ సంగీతము (క), 2-30 హైదరాబాద్ ఎ వరె 3-10 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వరె 6-15 గ్రామస్థుల కార్యక్రమం యక్షప్రశ్నలు బుర్రకథ ప్రకటనలు, దరలు, వాతావరణం. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వరె 9-15 పదం, జావళి, 9-30 హైదరాబాదు ఎ వరె, 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు. 6-40 భక్తిరంజని, 7-00 తె-వా. 7-15 "సుప్రభాతమ్" సంస్కృత కార్యక్రమము (మద్రాస్ నుండి కిలే), 7-30 మృత్యుంజయ విలాసమునుండి పాటలు (ఎ క), 7-45 సంగీత శిక్షణ (హైదరాబాద్ నుండి కిలే), 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 వాద్యగోష్ఠి [మద్రాస్ నుండి కిలే], 1-30 ప్రొఫెసర్ నారాయణ్ రావు వ్యాస్ (క). 1-50 తె-వా, 2-00 లలిత సంగీతం (ఎ.క), 2-20 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము, 3-00 వి. ఆర్. గజలక్ష్మి [మద్రాసు నుండి కిలే], 4-00 వాతావరణ సూచ, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 "రేడియో వార్తావాహిని", 7.40 లలిత సంగీతం టి. బసవకుమారి, 8-00 ఈమని శంకరశాస్త్రి: వీణ (ఎ.క) 8-30 ఢిల్లీనుండి కిలే, 8-45 శాస్త్రీయ సంగీతము ([illegible] 9 15 లలిత [illegible] 9-30 ఆంధ్ర దేశపు జానపదగీతాలు, 9-50 ఉభయ కుశలోపరి-శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 10-00 భక్తిరంజని: సదాశివ, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

.....

మహత్తరమైన 4 వ సంయుక్త వారము

నియోలైట్ ఫిలింస్ వారి

సన్ ఆఫ్ సిందబాద్

తా॥ ప్రేమ్‌నాథ్, జనీత్, నిషి, తివారి, పమ్మి, సుందర్, కుల్‌దీప్, జగదీష్, భగవాన్, పూర్ణిమ,

దర్శకత్వం: వానాభాయ్‌భట్.
సంగీతం: చిత్రగుప్త.

కృష్ణా హైద్రాబాద్.

పిక్చర్‌హౌస్ మల్లేపల్లి.

చిత్రా సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.

(Trupix)

నేటి రాత్రి — నేటి రాత్రి

యూనిటీ ఫిలిమ్స్ సమర్పించు

"సచ్చేకా-బోల్‌బాల"

తా: కుమ్‌కుమ్, చంద్రశేఖర్, రాధాకృష్ణ, శ్యామ్‌కుమార్, ప్రతిమాదేవి, జీవన్‌కళ, కేసరి, భగ్‌వాన్.

యాకుత్‌మహల్ హైద్రాబాద్ — మినర్వా సికింద్రాబాద్

తాజ్‌మహల్ - మల్లేపల్లి

నేడు 3ఆటలు: 6-30 మరియు 9-30 గం॥

దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి

ఆంధ్ర ప్రదేశ్ అంతటా అద్భుతముగా పొగడబడుచున్న ఉత్తమ సాంఘిక చిత్రము.
స్త్రీ పురుషులమధ్య మాంగల్యబలము పవిత్రబంధమని నిరూపించు అద్భుత కథా వస్తువు.
నేడే తప్పక చూడండి!

అన్నపూర్ణా వారి

మాంగల్యబలం

నిర్మాత: డి. మధుసూదనరావు.

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు.

తా॥ సావిత్రి, నాగేశ్వర్రావు, బేబిశశికళ, రేలంగి, సూర్యకాంతం, కన్నాంబ, వరలక్ష్మి, రంగారావు, రమణమూర్తి, కుటుంబరావు, డా॥ శివరామకృష్ణయ్య వంగర.

ఒకే ప్రాయము:

ప్యాలెస్ హైద్రాబాదు.

అజంతా సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-0 & 9-30 గం॥

రామా - వరంగల్.

[Trupix]

నవయుగ విడుదల

బర్మాప్రధానితో యిటో చర్చలు

నేడే ఇండియాకు ప్రయాణం

రంగూన్, జన 9

యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటో ఇండోనీషియా పర్యటనను ముగించుకొని నిన్న ఉదయం యిక్కడికి వచ్చారు. ఆయన వెంట టిటో సతీమణి తదితరులు ఉన్నారు.

ఆయన రేపు శనివారంనాడు భారతదేశానికి ప్రయాణమవుతారు. రంగూన్‌లో ఉండే రెండురోజులలో బర్మాప్రధాని జనరల్ నీవీతో ఉభయ దేశాలకూ శ్రద్ధాసక్తులుగల అంతర్జాతీయ వ్యవహారాలను గురించి చర్చిస్తారు.

....—

బర్మా మాజీ అధ్యక్షుని యింట దొంగతనం

బర్మా మాజీ అధ్యక్షుడు డా॥ బావు యింటిలో నిన్న దొంగలుపడిరు. 6 లక్షల విలువైన నగలను అపహరించారు. దొంగలు ప్రాణాలు తీస్తామని బెదిరించినందున డా॥ బావు తదితరులు ఏమీ చేయలేకపోయారు.

—....

ఫ్రాన్సు కొత్త ప్రధానిగా డెబ్రి నియామకం

ప్యారిస్, జన 9

ఫ్రాన్సు అధ్యక్షుడుగా నిన్న ప్రమాణ స్వీకారంచేసిన జనరల్ డిగాల్ ఎం. మైఖేల్, డెబ్రి [46]ను కొత్త ప్రధానిగా నియమించారు.

జనరల్ డిగాల్ మంత్రివర్గంలో డెబ్రి వ్యాయమంత్రిగా పనిచేశారు. 24 గంటలలో తన మంత్రివర్గ జాబితాను తయారు చేస్తానని డెబ్రి అన్నారు.

ప్రకటన

మెదకు జిల్లా గజవెల్లి తాలూకాకు చెందిన వరదరాజపుర గ్రామనివాసులును, అక్కడి పోలీసుపటేలును ఐన శ్రీ అనంత రాజయ్యగారి కుమారులగు శ్రీ పెంటయ్యగారితో నా కుమార్తెయగు చి॥ సౌ॥ రాజేశ్వరి వివాహము జరిగినది. నిష్కారణముగా నిప్పుడు నా అల్లుడగు శ్రీ పెంటయ్యగారు సల్లగొండ జిల్లా భువనగిరి తాలూకాకు చెందిన కొలను పాక గ్రామ నివాసులైన శ్రీ ఆకుల వెంకయ్యగారి కుమార్తె నొకదానిని మరల వివాహము చేసికొన నిశ్చయించినట్లు నాకు తెలిసినది. మొదటి భార్య ఉండగా రెండవ వివాహము చేసుకొనుట హిందూ వివాహ శాసనమునకు విరుద్ధమైన విషయమనియు, అట్టి రెండవ వివాహము చెల్లదనియు ఉభయపక్షములవారికి బహుశః తెలియనందున ఇట్టి వివాహమునకు తలపెట్టినారని నేననుకొనుచున్నాను. ఈ కారణమున శ్రీ పెంటయ్యగారికిని వారి తల్లిదండ్రులకును శ్రీ ఆకుల వెంకయ్యగారికిని మరియు నితరులెవరైన తమ పిల్లనిచ్చి శ్రీ పెంటయ్యగారితో వివాహము చేయదలచినచో అట్టివారికిని వారు తలచిన కార్యము పైనవిశదీకరించిన చట్టమునకు వ్యతిరేకమైనదనియు, అది వివాహమనుటకు వీలుకాదనియు ఇందు మూలమున తెలియజేయనైనది.

మున్ముందుగ ఈవిషయము తెలిపినపిదప కూడా ఇట్టి రెండవ వివాహమును జరిపినచో ఉభయపక్షముల వారిపైన తగినచర్య తీసికొననగును.

ఇట్లు
వెలగల వెంకటపాపయ్య
ఆకునూరు గ్రామం,
జనగామ తాలూకా,
వరంగల్ జిల్లా.

స్త్రీ విద్యకు జాతీయ కౌన్సిల్ ఏర్పడాలి

దుర్గాబాయి కమిటి సిఫార్సు

న్యూఢిల్లీ, జన 9

శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ అధ్యక్షతలో 1958 మేలో నియమించబడిన స్త్రీవిద్య జాతీయ కమిటీ తన నివేదికను జనవరి 5వ తేదీన భారత ప్రభుత్వానికి సమర్పించినది బాలికలు, స్త్రీల విద్యకు ఒక జాతీయ కౌన్సిల్‌ను సాధ్యమైనంత త్వరలోనే ఏర్పాటు చేయడానికి తగుచర్యల్ని గైకొనాలని ఆ నివేదికలో సిఫార్సు చేయబడింది.

స్త్రీవిద్యా సమస్యను ముఖ్యమైనదిగా భావించాలనీ, స్త్రీ పురుషులు సమానంగా విద్యావంతులయ్యేందుకు తగుచర్యల్ని గైకొనాలనీ కమిటీసూచించినది.

స్త్రీవిద్య చాల ముఖ్యమైనదనీ, జాతీయ ప్రాముఖ్యంగలదనీ, దేశం సత్వరాభివృద్ధిని సాధించడానికి అత్యవసరమనీ పేర్కొనబడింది.

స్త్రీవిద్యా వ్యవహారాల్ని చూడడానికి విద్యాశాఖలో ప్రత్యేక యంత్రాంగాన్ని నెలకొల్పాలని ఆ నివేదిక సూచించినది.

....—

శ్రీ సుబ్రహ్మణ్యం పోటీ చేయడట

కాంగ్రెసు అధ్యక్ష పదవి

అభయంకర్ నగర్, జన 9

కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఫలానా వ్యక్తిని అధిష్ఠానవర్గం నిర్ణయించినట్లు ప్రకటించబడలేదనీ మామూలు క్రమములో ఎన్నిక జరుగుతుందనీ స్పష్టపడింది. అధ్యక్ష పదవికి భాయంగా వినబడిన మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పేరు యిప్పుడిక వినరావడం లేదు.

శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్ష పదవికి పోటీ చేయరని ఒక ప్రముఖ తమిళ కాంగ్రెసు నాయకుడన్నాడు.

.....

మళ్లీ పాక్ సాయుధ దళాల కాల్పులు

సిల్చార్, జన 9

పాకిస్తానీ సాయుధ దళాలు జనవరి 7వ తేదీన పథారియా రిజర్వు అడవిలోని హార్తకిత్లాపద్ద రెండు సార్లు కాల్పులు జరిపారు.

వారిచర్య ఉభయ ప్రాంతాల డిప్యూటీ కమిషనర్ల మధ్య కుదిరిన యుద్ధవిరమణ ఒప్పందానికి విరుద్ధమైనది. భారత దళాలు మళ్లీ కాల్పులు జరపలేదు. పాకిస్తాన్‌కు తీవ్రనిరసన తెలపబడింది.

...—

యస్.యస్.యల్.సి. పరీక్ష

హైదరాబాద్, జనవరి 8

1958 అక్టోబరులో జరిగిన యస్.యస్.యల్.సి. పరీక్షకు హాజరై 1959 మార్చిలో కూడా హాజరు కాదలచిన వారు రు 16ల ఫీజుప్రభుత్వ బ్రాంచిలోగానీ, హైదరాబాదు స్టేట్ బ్యాంక్‌లోగానీ, 2-1-1959 నుండి 20-1-59 వరకు-యీ రెండు రోజులు కూడా-చెల్లించిదరఖాస్తులను22-1-59 నగానీ, పూర్వంగానీ, ఆంధ్రప్రదేశ్ సెకండరీ బోర్డు కార్యదర్శికి అందునట్లు పంపవలెను. తరువాత వచ్చే దరఖాస్తులు చెల్లవు. ఆంధ్రప్రదేశ్ గెజెటులో వచ్చే సంచికలో జరిగే ప్రకటనలో వివరాలు చూడవచ్చు.

గోవధను దేశమంతటా నిషేధించాలి

గోరక్షా సమ్మేళనం విజ్ఞప్తి

అభయంకర్ నగర్, జన 9

నేడిక్కడ రెండురోజుల సమావేశాన్ని ముగించిన అఖిల భారత గోరక్షా సమ్మేళనం దేశమంతటా ఆవులు, తదితర పశువుల వధను నిషేధించాలనీ, తెలకపిండి, తవుడులాటి పశువుల ఆహారాన్ని ఎగుమతి చేయరాదనీ కోరుతూ తీర్మానం ఆమోదించినది

సేట్ గోవిందదాస్, ఎం-పి-(కాం) అధ్యక్షత వహించిన యీ సమావేశం గోరక్షణకు, పాలు, నెయ్యి ఉపయోగాన్ని ప్రోత్సహించడానికి గోశాలల్ని నెలకొల్పాలనికూడ మరొతీర్మానంలో కోరింది.

.....

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్

ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు
ఫోన్ 4412.

హైదరాబాదు, జనవరి 8

120 శేర్లు.	వల్లా	ఒక్కంటికి
కొడ్డబియ్యం	48-0-0	49-0-0
నెంబర్లు కొ॥	51-8-0	53-8-0
సాంబర్లు పా॥	66-8-0	68-0-0
కొత్తసాంబార్లు	55-0-0	53-12-0
కూకలు	82-0-0	88-0-0
వరంగల్ సాంపా	66-8-0	72-8-0
కందులుపెద్దవి కొ॥	63-0-0	65-0-0
కందులుచిన్నవి కొ॥	58-0-0	61-0-0
మినుములు	51-0-0	54-0-0
సెనగలు కొ॥	72-0-0	72-8-0
బెల్లం	38-0-0	43-12-0
పెసర్లు కొ॥	52-0-0	62-0-0
తెల్లజొన్నలు	37-0-0	41-0-0
పచ్చజొన్నలు	30-0-0	33-0-0
మిరపకాయలు	180-0-0	108-0-0
పసుపు	54-12-0	60-0-0
వుల్లిగడ్డ కొ॥	18-0-0	21-8-0
చింతపండు కొ॥	63-0-0	78-0-0
నల్లవులువలు	29-0-0	28 11-0
తెల్లనువ్వులు	85-0-0	95-0-0
పద్దలు	38-0-0	40-0-0
పెద్ద కందిపప్పు	92-12-0	93-0-0
చిన్న కందిపప్పు	86-0-0	88-0-0
సెనగపప్పు	87-0-0	89-0-0
పెసరపప్పు	85-0-0	86-0-0
మినుపపప్పు	69-8-0	70-0-0
లంకపిండి	74-0-0	75-0-0
ఆముదాలు		56-12-0
ఇలాయితికాయ	50-0-0	52-0-0
యెర్రనువ్వులు		90-0-0
యెర్రబొబ్బర్లు		51-0-0

12 శేర్ల మణుగు		
అల్లం	3-10-0	4-0-0
వుల్లిగడ్డ	14-0-0	15-0-0
పల్కుమూటె	15-0-0	

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.
సిద్దంబర్ బజార్, ఫోన్ నెం-4890

హైదరాబాదు, జనవరి 9

బంగారం	114-0-0
అశోక్ పీపులు	114-8-0
సవరసు	73-0-0
వెండి100 తు.	192-8-0
చిల్లర తు 1 కి	1-15-8

భారతదేశం వలె రిపబ్లిక్‌గా ఘానా

త్వరలో అవతరించగలదని ఘానాప్రధానినక్రుమా

ఆశాభావం: ఇండియా పర్యటనను ముగించుకొని కైరోకు ప్రయాణం

బొంబాయి, జన 9

ఘానా ప్రధాని డా॥ నక్రుమా భారత దేశములో 17రోజుల పర్యటనను ముగించుకొని నిన్నరాత్రి కైరోకుబయలు దేరి వెళ్ళారు- విమానాశ్రయంలో ఆయనకు ఘనమయిన వీడ్కోలివ్వబడినది-

తనపర్యటన చాల సంతోషప్రదంగా జరిగిందనీ, చాలవిషయాలు తెలుసుకొన్నాననీ ఆయనన్నారు-

అంతకుముందు బెంగుళూరు నుండి బొంబాయివస్తూ ఘానా ప్రధాని పూనాలోఆగి అక్కడి రక్షణ వ్యవస్థ తదితర ఫ్యాక్టరీలు చూశారు-

జాతీయ రక్షణ అకాడమీ ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ ఘానా కూడ త్వరలోనే భారత దేశంవలె సర్వస్వతంత్రమైన రిపబ్లిక్ కాగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు-

కైరోకు నక్రుమా చేరిక

కైరో, జనవరి 9. రెండు రోజుల పర్యటన నిమిత్తం నేటి ఉదయం కైరోకు ఘానా ప్రధాని డా॥ నక్రుమా చేరినట్లు కైరో రేడియో ప్రకటించినది.

....—

జాతీయ వస్తు ప్రదర్శన శాల కళాఖండాల కొనుగోలు సంఘం

హైదరాబాద్, జన 9

న్యూఢిల్లీలోని జాతీయ వస్తు ప్రదర్శనశాల కళాఖండాల కొనుగోలు సంఘం జనవరి 8 వ తేదీన నవాబ్ మెహిదీనవాజ్‌జంగ్ అధ్యక్షతన పబ్లిక్ గార్డెన్స్‌లోనిఅజంతాభవనంలో సమావేశమయింది. జనవరి 9,10 తేదీల్లో కూడా సమావేశాలు జరుగుతాయి. చిత్తరువులు, టెక్స్టైల్స్, కంచు విగ్రహాలు వగయిరా కళాఖండాలను జాతీయ మ్యూజియంకొరకు కొనటానికి సంఘం వారు కొన్నిటిని ఎన్నుకుంటారు. తమవస్తువులు అమ్మదలిచిన వ్యక్తులు వాటిని స్వయంగా కమిటీ వారి వద్దకు తెచ్చి పైన పేర్కొన్న తేదీలలో ఉదయం 11 గం. సాయంత్రము 5 గంటల మధ్య కాలములో చూపించవలెను. పబ్లిక్‌గార్డెన్స్‌లోని మ్యూజియంలోఉన్న జాతీయమ్యూజియమ్ కార్యదర్శి శ్రీ బి.యన్ భరద్వాజ్ కలిసిమాట్లాడవలెను.

షాద్‌నగర్‌లో సమితి పరిశీలక బృందం

మహబూబునగరం, జన 9

ఐక్యరాజ్యసమితి కమ్యూనిటీ అభివృద్ధి ఇవాల్యుయేషన్ మిషన్ జనవరి 6వ తేదీ ఉదయం షాద్‌నగర్ వచ్చింది.

ఈ జట్టు నాయకుడు కాల్డువెల్ షాద్‌నగర్ సమితి బ్లాకుసభ్యుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ బ్లాకు సాధించిన అభివృద్ధిని అభినందించారు. పాపిరెడ్డిగూడెం, బూరుగుల్, కామదానం, జాలానగర్‌లలో యీ మిషన్ పర్యటించినది. జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ పి- రాజగోపాలరావు, బి. డి. ఓ- శ్రీ సామ్యూల్ వారివెంట ఉన్నారు.

మహబూబ్ నగరంలో విద్యామంత్రి శ్రీ బులుసు

విద్యామంత్రి శ్రీ బులుసు ప్రభాకర పట్టాభిరామారావు జనవరి 6వ తేదీన మహబూబునగరం వచ్చి జిల్లా ఉద్యోగులతో చర్చలు జరిపారు. జిల్లా అవసరాల్ని ఉద్యోగులు గమనించి వాటిని తీర్చాలన్నారు.

తుపాకి కాల్పుల అభ్యాసం

హైదరాబాద్, జన 9

1959 సంవత్సరంలో అప్పుడప్పుడు తుపాకీ కాల్పుల అభ్యాసంచేయటానికి భారతసైన్యానికి చెందిన ఆర్టిలరీ దళాలను ప్రభుత్వం అనుమతించింది. ఆసమయంలో ప్రమాదమండలంలో గ్రామస్థులు ఉండరాదు, దానిలోనికి ప్రవేశించరాదు, మిలిటరీవారు ఉపయోగించిన సాధనసామగ్రిని ఎవరూ తాకరాదు, ఈ కాల్పుల అభ్యాసం చేసే ప్రాంతంలోనికి వచ్చేగ్రామాలజాబితా

ఉత్తరం:- హైదరాబాద్ జిల్లాకు చెందిన జగ్గమగూడ, ఆదాస్‌పల్లి,ఉద్దెమర్రి గ్రామాలు, నల్లగొండ జిల్లాకు చెందిన మునిరాబాద్, బుందకాడిపల్లి ప్యారారం, చీకటిమామిడి గ్రామములు.

తూర్పు:- నల్లగొండజిల్లాకుచెందిన మాచనపల్లి, మరియాల, చాతరపల్లి, ఫకీరుగూడ, మద్దుంపల్లి, జయసేపల్లి గ్రామాలు.

దక్షిణం:- నల్లగొండజిల్లాకుచెందిన కొండమాడుగు, మహాదేవపురం, జమీలపేట గ్రామాలు. హైదరాబాద్‌జిల్లాకు చెందిన ఖడేపాగూడా, కీసరచిర్వాల, అహ్మద్‌గూడ, కుపయ్ ఖాప్రి గ్రామాలు.

పడమర:- హైదరాబాద్ జిల్లాకు చెందిన సింగాయపల్లి, తూముకుంట, పామియార్‌పేట గ్రామాలు.

కాల్పుల సమయంలో ఖాళీ చేయవలసిన గ్రామాలు:

హైదరాబాద్ జిల్లా:- ఉప్పరపల్లి, రామరాజుపేట, పొన్నాల, హుస్సాయిపల్లి, కేశవపురం, అంకిరెడ్డిపల్లి, గండినరసంపల్లి, యాదగిరిపల్లి, తిమ్మాయిపల్లి, ధర్మారం, అంతాయపల్లి మర్కారం, హరిదాసుపల్లి, చెన్నాపురం, బొప్పనూరు, ఇంకా యీప్రాంతంలో పడే ఇతరగ్రామ మేదయినా.

నల్లగొండ జిల్లా:- జలాల్‌పురం, తూముకుంట, రామలింగంపల్లి, కాజిపేట, మారియాల, రంగాపురం,రామవరం, ధర్మారెడ్డిపల్లి, హాజీపురం, మైసిరెడ్డిపల్లి, మల్లారం, రహీంఖాన్‌పేట, తిరుమలగిరి,నాగిసేనిపల్లి,పర్వతపురం, జయపల్లి, ఇంకా యీప్రాంతములోపడే యితరగ్రామ మేదయినా.

కాల్పులు అభ్యాసంజరిగే ప్రాంతం పరిహద్దుల మీదగల బావులు ఆ సమయంలో ఉపయోగించటానికి వీలుండదు.

తూర్పు:- నల్లగొండజిల్లాకుచెందిన మాచనపల్లి, మరియాల, చాతరపల్లి, ఫకీరుగూడ, మద్దుంపల్లి, జయసేపల్లి గ్రామాలు.

దక్షిణం:- నల్లగొండజిల్లాకుచెందిన కొండమాడుగు, మహాదేవపురం, జమీలపేట గ్రామాలు. హైదరాబాద్‌జిల్లాకు చెందిన ఖడేపాగూడా, కీసరచిర్వాల, అహ్మద్‌గూడ, కుపయ్ ఖాప్రి గ్రామాలు.

పడమర:- హైదరాబాద్ జిల్లాకు చెందిన సింగాయపల్లి, తూముకుంట, పామియార్‌పేట గ్రామాలు.

కాల్పుల సమయంలో ఖాళీ చేయవలసిన గ్రామాలు:

హైదరాబాద్ జిల్లా:- ఉప్పరపల్లి, రామరాజుపేట, పొన్నాల, హుస్సాయిపల్లి, కేశవపురం, అంకిరెడ్డిపల్లి, గండినరసంపల్లి, యాదగిరిపల్లి, తిమ్మాయిపల్లి, ధర్మారం, అంతాయపల్లి మర్కారం, హరిదాసుపల్లి, చెన్నాపురం, బొప్పనూరు, ఇంకా యీప్రాంతంలో పడే ఇతరగ్రామ మేదయినా.

నల్లగొండ జిల్లా:- జలాల్‌పురం, తూముకుంట, రామలింగంపల్లి, కాజిపేట, మారియాల, రంగాపురం,రామవరం, ధర్మారెడ్డిపల్లి, హాజీపురం, మైసిరెడ్డిపల్లి, మల్లారం, రహీంఖాన్‌పేట, తిరుమలగిరి,నాగిసేనిపల్లి,పర్వతపురం, జయపల్లి, ఇంకా యీప్రాంతములోపడే యితరగ్రామ మేదయినా.

కాల్పులు అభ్యాసంజరిగే ప్రాంతం పరిహద్దుల మీదగల బావులు ఆ సమయంలో ఉపయోగించటానికి వీలుండదు.

కార్మిక మంత్రి పర్యటన

స్థానిక పరిపాలన, కార్మికశాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్య జనవరి 15వ తేదీ ఉదయం 7 గంటలకు కారులో ఖమ్మం వెళ్తారు. వరంగల్ కూడా సందర్శించి తిరిగి వారు 18 వ తేదీ రాత్రి 10-30 గంటలకు హైదరాబాదు చేరుతారు.

సినిమాల చట్టంనుండి మినహాయింపు

అమృతాంజన్ లిమిటెడ్ వారి వస్తువుల ప్రచార సందర్భంలో సంచారక సినిమా శకటం ద్వారా ఫిల్ములు ప్రదర్శించే యేర్పాటును 1955 సంవత్సరపు ఆంధ్ర, 1952 సంవత్సరపు హైదరాబాద్ సినిమాప్రదర్శన చట్టంలోని 3 వ సెక్షన్ నుండి ప్రభుత్వం మినహాయించింది.

గ్రంథ నిషేధం రద్దు

మతనాయకుల జీవితగాథలు- అనే పేరుతో భారతీయ విద్యాభవన్ ప్రచురించిన అంగ్లగ్రంథాన్ని లోగడ బీహారు ప్రభుత్వం నిషేధించింది. తిరిగి ఆ నిషేధం రద్దుచేయబడింది. మహమ్మద్ ప్రవక్తను గురించి అధ్యాయం తొలగించాలనీ, ఆయనవిషయం ఎక్కడా ప్రస్తావించరాదనే షరతుతో ఈ నిషేధం తొలగించబడింది.

అడవి భూముల కేటాయింపు

1949 నుండి శ్రీ వి. గోపాలరాజు వగైరాలు సేద్యం చేసుకుంటున్న నల్లగొండజిల్లా పర్వతగిరి గ్రామంలోని సర్వే నెం. 178, 208, 216, 217, 218 ర్లలో 28 ఎకరాల ప్రాంతాన్ని అడవినుండి విడదీసి, రెవిన్యూశాఖ పరం చేయాలనీ, సదరు భూమి 25-7-58గల రెవిన్యూశాఖ జి. ఓ, నెం.1404రు. లోని సూత్రాల మేరకు కేటాయించబడాలనీ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

సోవియట్ దేశంలో 40 కొత్త నగరాల నిర్మాణం

మాస్కో, జన 9

1958లో సోవియట్ దేశంలో 40 కొత్త పట్టణాలూ, సుమారు 800 కార్మిక వాడలు నిర్మించబడ్డాయి. 1958లో దేశంలోని నివాస స్థలం 8 కోట్ల 50 లక్షల చదరపు మీటర్లు ఎక్కువైంది. అంటే 1957లో కంటె 15 శాతం ఎక్కువ.

మొత్తం గృహనిర్మాణ పరిమాణంలోనూ ప్రతి వెయ్యిమంది జనాభాకు గృహ నిర్మాణంలోనూ నేడు ప్రపంచంలో సోవియట్ దేశానిదే అగ్రస్థానంబూలం. గడచిన ఏడాది సోవియట్ దేశంలో ప్రతివెయ్యి మందికి 10.6 ఫ్లాట్స్ చొప్పున నిర్మించబడితే అమెరికాలో 6.7 ఫ్లాట్స్, బ్రిటన్‌లో .9వ ఫ్లాట్స్ నిర్మించబడ్డాయి.

హవానాకు ఫెడరల్ కాస్ట్రో రాక

హవానా, జనవరి 9

క్యూబా విప్లవ విజేత ఫెడర్ కాస్ట్రో నేడు హవానాకు వచ్చాడు. ఆరుమైళ్ళ పొడవుగా ఏర్పడిన వీరసైనికుల ఊరేగింపుకు రాజధాని ప్రజలు స్వాగతం చెప్పారు.

నూతన క్యూబా ప్రభుత్వాన్ని కెనడా ప్రభుత్వం గుర్తింప కెనడా తన నిర్ణయాన్ని నేడుప్రకటించినది.

ఒక ఇజ్రాయిల్ విమానం కూల్చివేత

కైరో, జనవరి 8

సినాయ్ భూసంధివద్దజరిగిన విమాన యుద్ధంలో ఈజిప్షియన్ ఫైటర్ విమానాలు ఒక ఇజ్రాయిల్ ఫైటర్ విమానాన్ని కూలగొట్టాయని మరొకదానికి నష్టాన్నికల్గించాయని తెలుస్తున్నది.

మంత్రుల ఉత్తర్వులనే ధిక్కరించే ఉద్యోగులు!

ప్రభుత్వ యంత్రాంగంలో మార్పురానిదే ప్రణాళికలు విజయవంతంకావని శ్రీ పెండేకంటి వివరణ

కర్నూలు, జనవరి 9

"ప్రభుత్వం చేసే ప్రతి అభివృద్ధి పథకాన్నీ ప్రతి కాంగ్రెసు కార్యకర్త ప్రచారంద్వారా ప్రజలకు తెలియజేయాలి" అని గత 2 వ తేదీన కర్నూలు జిల్లాలోని మండల కాంగ్రెసు సంఘ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ యస్.వి.పి. పట్టాభి రామారావు అన్నారు.

గత అక్టోబరు 2వ తేదీనుండి జిల్లాలో 'పాదయాత్ర' చేసిన సందర్భంలో శాసన సభ్యులు, తాలూకా, మండల కాంగ్రెసు సంఘాలు సేకరించిన ప్రజల అభిప్రాయాలు, గ్రామాభివృద్ధి పథకాలను స్వయంగా మంత్రి తెలుసుకొని జిల్లా అధికారులతో చర్చించి తగు కృషిసల్పేందుకు ఈ సమావేశము ఏర్పాటు చేయబడింది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి జిల్లాలోని అన్ని తాలూకా, మండల కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, సాను భూతి పరులు హాజరైనారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి (ఎం-ఎల్-సి-) స్వాగతం పలుకుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ రంగారెడ్డి ఎన్నికైన తరువాత యిలాంటి మహత్తర కార్యక్రమాలను ఏర్పాటు చేసి, సామాన్య కార్యకర్తలకుకూడా సమాన దృష్టితో కృషిచేస్తున్నందులకు అభినందనీయులు అన్నారు. తర్వాత శ్రీ పిడతల రంగారెడ్డి సమావేశాన్ని ప్రారంభిస్తూ యిలా అన్నారు:

"కాంగ్రెసు సంఘాలు, ప్రభుత్వము పరస్పర సహకారంతో వుంటేనే ప్రభుత్వ ప్రణాళికల రథం సాగుతుంది. గాని పదవీ వ్యామోహంతో, ముఠాలతో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని కాంగ్రెసు సంఘాలలో వుంటూ ప్రత్యక్షంగా విమర్శించిన వారు దేశద్రోహులు, అయితే నిర్మాణ కరమైన విమర్శలు కాంగ్రెసు సంఘంలోనే చేస్తూ సలహాలు యివ్వడము సమంజసము. లేదా స్వయంగా గ్రామాభివృద్ధికి, ప్రజాసేవకు తోడ్పడుతూ ఉదాహరణలు చూపించాలి.

ఈనాడు చాలమంది మిత్రులు ఎక్కడ చూసినా, ఏమో తెలిసినట్లుగా కాంగ్రెసు బలహీనమైనట్లు, ప్రజల్లో అయిష్టము ఏర్పడినట్లు, అధికార కాంగ్రెసు, అధికారం లేని తిరుగుబాటుదారుల కాంగ్రెసు వున్నట్లు, బజార్లలో, హోటళ్లలో, బస్సులలో, యిష్టమొచ్చినట్లు తేలికగా మాట్లాడుతోవడము పరిపాటైంది. దీన్నిబట్టి ప్రతిపక్ష పార్టీల వారు కూడా ఆంధ్రలో బలంగా తమ పార్టీ వున్నట్లుగా మాట్లాడుతున్నారు.

"గత రెండు ఉప ఎన్నికలలో కాంగ్రెసుకు విజయం చేకూరింది. కాని ఆత్మకూరు ఎన్నికల్లో పి- యస్-పి-తో కమ్యూనిస్టులు చేతులు కల్పడం, కేరళ రాష్ట్రంలో డి-యస్-పి-ని దూషించడం వారికి అలవాటైంది. కేవలం కాంగ్రెసునే వ్యతిరేకిస్తే, పార్లమెంటులో సోషలిస్టులతో ఎందుకు చేయికల్పకూడదు- ఈ విషయాలు ప్రజలకు విశదంగా తెలియవు, కాబట్టి కాంగ్రెసు కార్యకర్తలు "పాదయాత్ర" వల్ల తెలుసుకొని, జిల్లా కాంగ్రెసు సంఘానికితెల్పుతూ, లైజాన్' కమిటీలోచర్చించి, రాష్ట్ర కాంగ్రెసుకు తెల్పుతే, ప్రభుత్వంతో సంప్రదించి తగుకృషి క్రమేణ జరుగుతుంది- ముఖ్యంగా కాంగ్రెసు సంఘాల సభ్యులు, ప్రాథమిక సభ్యత్వంలో యింకా ఎక్కువశ్రద్ధ తీసుకోవలసి వుంటుంది-

"నేను ఈ జిల్లా వాసిని కాబట్టి మీరు ఎక్కువగా కృషిచేసి మన జిల్లా పేరు ప్రతిష్ఠలు నిల్పాలి" అని అన్నారు-

ప్రభుత్వ యంత్రాంగంలో మార్పు రావాలి

తదుపరి పార్లమెంటు సభ్యులు శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

"ప్రభుత్వ యంత్రాంగంలో మార్పు తెందనిదే ప్రణాళికలు దిగ్విజయం కావు- మంత్రులు స్వయంగా పరిశీలించి, ఉత్తర్వులు పంపినాకూడా ప్రభుత్వ ఉద్యోగులు విలంబన చేయడమేగా, మంత్రి ఉత్తర్వును ఉల్లంఘిస్తూ, తమ బాధ్యతను గుర్తించలేకపోతున్నారు- కేవలం మన ప్రభుత్వము ప్రజాప్రభుత్వం లాగావున్నది- అటుపిమ్మట శ్రీ సి. పి. తిమ్మారెడ్డి (ఎం. ఎల్. ఎ.) మాట్లాడుతూ యిలా అన్నారు.

"ఈనాడు కాంగ్రెసు కార్యకర్తలు మాత్రమే ఎక్కువ శ్రద్ధ, భాధ్యత తీసుకోవాలంటే కనీసం వారికి తగు హక్కులను ప్రభుత్వం కలుగజేయాలి. తాలూకా స్థాయిలో వారు కొన్ని అభివృద్ధి పథకాలు తెలుసుకొని ప్రభుత్వ ఉద్యోగస్థుల, గృహాల దగ్గరికి, ఆఫీసులకు వెళ్ళినా కూడా ఉద్యోగస్థులు లెక్కచెయ్యడములేదు. ఒకవేళ గ్రామాభివృద్ధికొరకై కాకుండా, వ్యక్తిగతంగా వెళ్ళిన సందర్భంలో ఉద్యోగస్థులు కాంగ్రెసు అధ్యక్షులవారికి తెలుపడం సముచితము. మేమంతా "పాదయాత్ర"లో కొన్ని వందల వినతి పత్రాలను సేకరించి తెచ్చాము. పత్రాలలో అన్ని పనులుకాక పోయినా కొన్ని పనులైనా చేయాలి.

శాసన సభ్యులు సైతం పచివాలయం చుట్టూ, తిరుగుతూ, కార్యదర్శులతో సంప్రదించినా కూడా పనులు జరుగడంలేదు. అలాంటప్పుడు కాంగ్రెసు కార్యకర్తలు ప్రజలదగ్గరికివెళ్ళి పనులు నిర్వహిస్తామని,ప్రచారం చేయడము మంచిదికాదు వారికి తగువిధంగా బదులు చెప్పేలాగా అధికారులకు నచ్చజెప్పాలి" అని చెప్పారు.

అనంతరం మంత్రి శ్రీ పట్టాభి రామారావు ఉపన్యసిస్తూ యిలా తెల్పారు.

"మన రాష్ట్రంలో అన్ని జిల్లాలూ వెనుకబడినవే. కాని ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పుతెచ్చుకొని, ఎలాగో అభివృద్ధి చేసుకొనుచున్నాము అందులో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ప్రాంతీయాభిమానాలు లేకుండా సహృదయతతో, సమానంగా అభివృద్ధి చేసుకొనుచున్నాము. ప్రభుత్వ పరిపాలన యంత్రాంగంలో కొన్నిలోపాలున్నాయనేసంగతిమాకు కూడా తెలుసును. అలా జరగకుండా కొన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎలా అయినప్పటికీ మనముఖ్యమంత్రి నిష్పాక్షికంగా, ధైర్య సాహసాలతో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధికి తెస్తున్నారు. వారికితోడుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి కూడా పనిని చాలా చాకచక్యంతో కొనసాగిస్తూన్నారు. కాబట్టి కాంగ్రెసు కార్యకర్తలు ఎక్కువగా కృషిసల్పితే ఆంధ్రప్రదేశ్‌లో మరో పార్టీ రాలేదు", అన్నారు.

Edited PrintedandPublished by N. NarothamReddy M A. for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A P,

వేధావళి

'ఆంధ్రకేసరి చిత్రపటం'

అయ్యా!

దేశానికి అనర్గళ సేవచేసిన, వర పభుత్వ శృంఖాల్ని త్రెంపిమాతృదేవి విముక్తికై పాటుపడిన మహానాయకుల్ని గౌరవించటం భారత ప్రభుత్వ సంప్రదాయం. పార్లమెంటు ఉన్నత భవనంలో వారిచిత్రపటాల్ని ఆవిష్కరించటంద్వారా భారత ప్రభుత్వంఅట్టి మహనీయుల ఎడ తనకున్న గౌరవాన్ని ప్రేమనూ వ్యక్తపరుస్తుంది. ఇంతవరకు అనేక దేశనాయకులచిత్రపటాలు లోకసభలోఅందంగా అలంకరించియున్నవి. ఇంకా అనేకులవి అలంకరించవలసియున్నవి.

ఆంధ్రప్రదేశ్ గడ్డపై అనేకవీరులు నాయకులు, మహాపురుషులు మొలకెత్తారు, వారిలో టంగుటూరి ప్రకాశం పంతులుగారు ప్రముఖులు. బ్రిటిష్ ప్రభుత్వపు అక్రమ పరిపాలన భరిముఖంగా రొమ్ము విరచి ధైర్యంతో నిలబడి, పోరాడి "ఆంధ్రకేసరి"అను నామధేయాన్ని అర్జించిన స్వాతంత్ర్య సమర మహాయోధుడు- ప్రకాశం పంతులుగారు దేశభక్తుడు, ఉన్నత రాజన